నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సోమవారం
21 అక్టోబరు
2024
పేజీలు 8
గుంటూరు
పల్నాడు

# రాజకీయ ఘనాపాటి ఆలపాటి





## విధేయతకు ఎమ్మెల్సీ అభ్యర్థిత్వంతో పట్టం కట్టిన తెదేపా

- యువతలో క్రేజ్ ఆయన సొంతం
- రాజకీయ వ్యూహంలో దిట్ట
- ఉమ్మడి గుంటూరు, కృష్ణాజిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆలపాటి పేరు ఖరారు
- హర్షం వ్యక్తం చేస్తున్న ఆలపాటి వర్గీయులు
- పట్టభద్రుల ఓట్లను చేర్పిస్తున్న తెదేపా ఎమ్మెల్యేలు
- ఆయన ఎన్నిక లాంచనమే కావచ్చు..!

తెదేపా రాజకీయాల్లో రాటు దేలిన మాజీ మంత్రి సీనియర్ నేత ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేరును ఉమ్మడి కృష్ణ, గుంటూరు జిల్లా. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. దీంతో ఆలపాటి అనుచరుల్లో హర్షం వ్యక్తం అవుతోంది. గుంటూరు జిల్లా రాజకీయాల్లో ఆయన యువతలో మంచి క్రేజ్ సంపాదించారు. మాట ఇస్తే తప్పడు అనే విషయాన్ని ఆయన అభిమానులు చెబుతూ ఉంటారు. పార్టీ అధికారంలో ఉన్నా, లేకపోయినా నిత్యం కార్యకర్తలకు అందుబాటులో ఉండటం ఆయన నైజం. ఇలాంటి గుణాలు ఉండటంతో ఆయన ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతంలో రాష్ట్ర మంత్రివర్గంలో కి. తీసుకొని అత్యంత కీలకమైన సాంకేతిక విద్యను కేటాయించారు. ఆయన హయాంలో రాష్ట్రంలో సాంకేతిక విద్య పెద్ద ఎత్తున అభివృద్ధి చెందింది. ఇంజనీరింగ్ కళాశాలలో ఆవిర్భవించాయి. ఆలపాటి రాజేంద్ర ప్రసాద్.. ఏపీ రాజకీయాల్లో సీనియర్ రాజకీయ నాయకుడుగా కొనసాగుతున్నారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో తెదేపా, జనసేన, బిజెపి పొత్తు పెట్టుకుని కూటమిగా ఏర్పడి ఎన్నికల్లో పోటీ చేయడం వల్ల తెనాలి స్థానాన్ని జనసేనకు కేటాయించాల్సి రావటంతో ఆలపాటి ఆ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండాల్సి వచ్చింది.

3లో

# ఫీజు రీయింబర్స్మెంట్ ఎప్పుడు...?



- చెల్లింపులపై విద్యార్థులపై పెరుగుతున్న ఒత్తిళ్లు
- ఫీజులు, పరీక్షలకు యాజమాన్యాల లింక్
- ఆగమ్యగోచరంగా విద్యార్థుల పరిస్థితి
- గాలిలో విద్యార్థుల భవిష్యత్తు

**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ విద్యా పథకాల ఊసేత్తడం లేదు. ముఖ్యంగా ఫీజు రీయింబర్స్మెంట్ పథకం అమలుపై నేటికీ స్పష్టత రాకపోవడంతో ఉన్నత విద్య చదువుతున్న పేద, సామాన్య విద్యార్థుల పరిస్థితి ఆగమ్య గోచరంగా మారింది. డిగ్రీ, ఇంజనీరింగ్ వంటి ఉన్నత చదువులపై ఆశలు పెట్టుకున్న పేద విద్యార్థులు ఇప్పుడు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చంద్రబాబు నేతృత్వంలో కూటమి సర్కార్ అధికారంలో వచ్చి నాలుగు నెలలు దాటినప్పటికీ ఈ పథకంపై కనీసం ఎటువంటి ప్రకటన చేయడం లేదు. ఈ నేపథ్యంలో ఇంజనీరింగ్ యాజమాన్యాలు ఫీజుల కోసం విద్యార్థులపై తీవ్ర ఒత్తిడి చేస్తున్నాయి. కళాశాల నిర్వహణ భారంగా మారిందనే కారణంతో ఫీజులు కట్టకపోతే పరీక్షలు సైతం రాయనీయబోమని పరోక్షంగా సందేశాలు ఇస్తున్నాయి.

**ఫీజుల కోసం పెరిగిన ఒత్తిడి** ఇంజనీరింగ్ విద్యలో నాలుగు సంవత్సరాలు కోర్స్ కోసం పేద, మధ్య తరగతి విద్యార్థులు ఆయా కళాశాలలో చేరారు. ప్రభుత్వం ద్వారా ఫీజు రీయింబర్స్మెంట్ పథకాల్లో భాగంగా సంవత్సరానికి రూ.35 వేలు గత ప్రభుత్వ హయాంలో వచ్చేవి. వైసీపీ ప్రభుత్వం కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించిన మూలంగా మూడేళు పాటు అసంపూర్తిగానే ఫీజు రీయింబర్స్మెంట్ అందింది. అది కూడా పూర్తిస్థాయిలో విద్యార్థులకు అందని పరిస్థితి నెలకొంది. రూ.35 వేలలో కొందరికి సగం, మరికొందరికి ఒకటే నాలుగేళ్లలో వంతు మాత్రమే జమ అయ్యింది. ఇలా అరకుర సొమ్ములే ఖాతాలలో పడటం వల్ల

మిగతా 3లో..

# తెనాలిలో రూ.1.25 కోట్ల తో నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## శంకుస్థాపన చేసిన పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్



**తెనాలి, మేజర్ న్యూస్ :** దీపావళి సందర్భంగా ఉచిత గ్యాస్ సిలిండర్ లా పథకాన్ని ప్రారంభిస్తామని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. పల్లె వారోత్సవాలు భాగంగా ఆదివారం తెనాలి నియోజవర్గంలో ఐదు గ్రామాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల నుంచి ఒక కోటి 25 లక్షల రూపాయలతో అంతర్గత సిసి రహదారి నిర్మాణ పనులకు మంత్రి నాదెండ్ల మనోహర్ శంకుస్థాపన చేసి శిలాఫలకాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి పార్టీల ఎన్నికల హామీలైన సూపర్ సిక్స్ లో 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఒకటి ఈ పథకం కింద లబ్దిదారులకు ఏటా 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తారు. ఉచిత గ్యాస్ సిలెండర్ల

మిగతా 3లో..

# నేటి ఉదయం గుంటూరులో ట్రాఫిక్ ఆంక్షలు: ఎస్పీ

**గుంటూరు క్రైం, మేజర్ న్యూస్:** గుంటూరు నగరంపాలెం పోలీసు స్టేషన్ పరిధిలో అమరవీరుల స్థూపం వద్ద అక్టోబర్ 21 వ తేదీ సోమవారం ఉదయం పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా గుంటూరు నగరం వెస్ట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ డైవర్షన్ ను క్రమబద్ధీకరించడం జరుగుతుందని గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు. ట్రాఫిక్ డైవర్షన్ ఉదయం 6 గంటల నుండి మొదలై కార్యక్రమం పూర్తి అయ్యేవరకు ఉంటుందని తెలియపరుస్తూ ప్రజలు పోలీసు వారికి సహకరించాలని గుంటూరు జిల్లా ఎస్పీ కోరారు. పట్టాభిపురం కంకరగుంట( ఫ్లైఓవర్) వైపు నుంచి మార్కెట్ వైపు (రమేష్ హాస్పటల్) వైపు వెళ్ళు వారు కలెక్టరేట్ జంక్షన్ వద్ద కుడివైపుగా తిరిగి కలెక్టర్ బంగ్లా రోడ్డు మెడికల్ క్లబ్ వైపు వెళ్ళవలెను. శంకర్ విలాస్ బ్రిడ్జి అండర్ పాస్ నుంచి మరియు రైల్వే స్టేషన్ నుంచి వచ్చే వాహనదారులు అంకమ్మ తల్లి గుడి వద్ద ఎడమ వైపు తిరిగి సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ఇంటి వైపు వెళ్లి కన్నవారి తోట రోడ్డులోని వైయస్సార్ బొమ్మ వద్దనుండి కలెక్టరేట్ రోడ్డు వైపు గాని వెళ్ళవలెను. మార్కెట్ వైపు (రమేష్ హాస్పటల్) నుంచి వచ్చే వాహనదారులు కలెక్టరేట్ మరియు పట్టాపురం ఫ్లైఓవర్ (కంకర కుంట) బ్రిడ్జి వైపు యథావిధిగా వెళ్ళగలరు. కోర్టు వారు, సిబ్బంది, లాయర్ లు పోలీసు పెరేడ్ గ్రౌండ్స్ ఎదురుగా ఉన్న కోర్టు లోపలికి వెళ్ళే వారు కోర్టు గేటు నెంబర్ 2 ద్వారా నే వెళ్ళగలరని పోలీసు వారికి సహకరించగలరు. అదేవిధంగా ఐ టి సి కార్నర్ వైపు నుండి



నగరంపాలెం పోలీస్ స్టేషన్ మీదుగా వచ్చే వాహనదారులు కలెక్టరేట్ ఆఫీస్ రోడ్డు, పట్టాపురం ఫ్లైఓవర్ మీదుగా వెళ్ల గలరని పోలీసు వారికి సహకరించాలని గుంటూరుజిల్లా ఎస్పీ తెలియపరిచారు. భారీ వాహనాలకు ఎటువంటి అనుమతి లేదు.. అవసరమైతే ఎస్బిఐ జంక్షన్ వద్ద 2 వీలర్స్ ఆటోలు మరియు కార్లు కూడా డైవర్షన్ చేయవలసిన అవసరం ఉంటుందని ఎస్పీ వివరించారు.

## జాతీయ జాషువా సాహితీపురస్కారాన్ని అందుకున్నడాక్టర్ ప్రజ్ఞాచారి



**తెనాలి మేజర్ న్యూస్:** పల్నాడు జిల్లా సత్తెనపల్లిహెల్ప్ ఫాండేషన్ ఆధ్వర్యంలో ప్రధానం చేసిన మహా కవి జాషువా జాతీయ పురస్కారాన్ని తెనాలి మండలం కొలకలూరు గ్రామానికి చెందిన డాక్టర్ నూతక్కి పూర్ణ ప్రజ్ఞాచారి సత్తెనపల్లి ఐ. ఏ. యం హాయ్ నందు సంస్థ అధ్యక్షుల ద్వారా అందుకున్నారు. ఫౌండేషన్ అధ్యక్షులు కంచర్ల బుల్లిబాబు కార్యదర్శి స్వామి, హైకోర్టు సీనియర్ అడ్వకేట్ అంజనీ దేవి పల్నాడు జిల్లా అటవీ శాఖ అధికారి రామచంద్రరావు, కె.ఎల్ యూనివర్సిటీ ప్రొఫెసర్, రమ్య తదితరులుడాక్టర్ నూతక్కి పూర్ణ ప్రజ్ఞాచారి జాతీయ జాషువా సాహితి పురస్కారం . అందజేశారుఈ సందర్భంగా డాక్టర్ ప్రజ్ఞాచారి మాట్లాడుతూ నవయుగకు చక్రవర్తి గుర్రం జాషువ పేరిట ప్రఖ్యాత పురస్కారంఅందుకోవటంఆనందంగా ఉందని, జాషువా పు రస్కారంతో తా ను అందుకున్న జాతీయస్థాయి అవార్డులు ఏడవదయిందని ప్రజ్ఞా చారి తెలిపారు. జాషువా జాతీయ సాహితీ పురస్కారాన్ని అందుకున్న డాక్టర్ పూర్ణ ప్రజ్ఞచారికి గ్రామపెద్దలు అభినందనలు తెలిపారు.

## భారతీయ ప్రాచీన వైద్యం ఆయుర్వేదం...

### పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి




గుంటూరు, మెడికల్ మేజర్ న్యూస్: భారతీయ ప్రాచీన వైద్యం ఆయుర్వే దమని పశ్చిమ శాసనసభ్యురాలు గల్లా మాధవి అన్నారు. గోరంట్ల, ఇన్నర్ రింగ్ రోడ్ సమీపంలోని శ్రీ వేంకటేశ్వర ఆయుర్వేద హాస్పిటల్ ఆధ్వర్యంలో స్థానిక శ్రీనివరావు పేట సాయి స్ప్రింగ్స్ అపార్ట్మెంట్ లో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటుచేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే గల్లా మాధవి మాట్లాడుతూ ఆయుర్వేదం మన జీవితంలో ఒక భాగమన్నారు. అన్ని రకాల జబ్బులను ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా పంచకర్మ విధానంలో నయం చేయించు కోవచ్చన్నారు. ఆయుర్వేదం పై ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ప్రజల్లో అపోహలు తొలగిస్తాయన్నారు. నిర్వాహకులు కొండా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శ్రీ వేంకటేశ్వర ఆయుర్వేద హాస్పిటల్ ఆధ్వర్యంలో వంద పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ను కోటక్కళ్ ఆర్య వైద్యశాల కు అనుబంధంగా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. హాస్పటల్లో నిపుణులైన వైద్యులు పర్యవేక్షణ చేస్తారన్నారు. కార్యక్రమంలో డాక్టర్ రాహుల్, డాక్టర్ ప్రణవి, డాక్టర్ ఐశ్వర్య, డాక్టర్ కాశ్యప్, మేనేజర్ మల్లేశ్వరి, కేరళ పంచకర్మ థెరపిస్టులు పాల్గొన్నారు.

## ప్రార్థనామందిరానికి చేయూతగా, బీసీ విద్యుత్ ఉద్యోగులు



**తెనాలి మేజర్ న్యూస్ :** బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో పెదపులివర్రు గ్రామపం చాయతీ గాజులపేట నందు ప్రార్థనా శిబిరము ఏర్పాటు చేసుకున్న దైవ సేవకులకు,ఫ్యాన్ మరియు కుర్చీలు ఏర్పాటు చేయమని అడగగా వారికి ఆదివారం ఫ్యాన్ మరియు కుర్చీలు బహుకరణగా ఇచ్చిన రాష్ట్ర విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పరిశ వెంకటేశ్వరరావు.

## రాష్ట్ర టైపిస్ట్ స్టెనోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా జి మోహన్ గోపాలకృష్ణ



**గుంటూరు మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ టైపిస్ట్ స్టెనోగ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా జి మోహన్ గోపాలకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు గుంటూరు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో గుంటూరు జిల్లా అధ్యక్షుడు బి విజయకుమార్ పర్యవేక్షణలో ఆదివారం జరిగిన అసోసియేషన్ జిల్లాల అధ్యక్షులు కార్యదర్శులు సభ్యులు ఈ ఎన్నికలు నిర్వహించారు కార్యదర్శిగా బీసీ శంకర్ నాయక్ కోశాధికారిగా బి సురేష్ బాబు సహాధ్యక్షులుగా ఏసుబాబు ఉపాధ్యక్షులుగా చెన్నారావు బి బ్రహ్మానందరెడ్డి వి చంద్రశేఖర్ మహమ్మద్ జాకీర్ కార్యనిర్వాహక కార్యదర్శులుగా ఎస్ ఎస్ కే శర్మ జి ప్రాణేశ్వరావు వి రామకృష్ణ కే మురళి కార్యదర్శులుగా కె అరుణ్ కుమార్ మహమ్మద్ అలీ ఎస్ కే నజీర్ అహ్మద్ ఎం సుధాకర్ క్రీడా కార్యదర్శిగా యు ప్రవీణ్ కుమార్ మహిళా ప్రతినిధులుగా వాణిశ్రీ దీప ఎన్నికయ్యారు ఎన్నికల అధికారులుగా సిహెచ్ నాగభూషణం పి శివరామకృష్ణ వ్యవహరించారు ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని బొకేలు పూలమాలలతో సత్కరించారు

## డాక్టర్ చివుకులకు డాక్టర్ అబ్దుల్ కలాం ప్రతిభ పురస్కారం



**గుంటూరు (సాంస్కృతి కం) మేజర్ న్యూస్:** స్థానిక ఏసీ కళాశాల ప్రాంగణంలోని ఆడిటోరియంలో సౌత్ రన్ ప్రైవేట్ లెక్చరర్స్ టీచర్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆదివారం సుగుణ సైన్స్ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ చివుకుల సాంబశివరావు ను డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ ప్రతిభ పురస్కారంతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు అధ్యక్షులు వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే నజీర్ అహ్మద్ అతిథులుగా విద్యావేత్తలు డాక్టర్ వి కన్నా మాస్టారు,కాటూరి వెంకటేశ్వరరావు, మేకల రవీంద్రబాబు, సంస్థ అధ్యక్షుడు డాక్టర్ నాగయ్య తదితరులు పాల్గొని డాక్టర్ చివుకుల సాంబశివరావు సత్కరించారు.

## పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ



**గుంటూరు(సాంస్కృతికం) మేజర్ న్యూస్:** స్థానిక కొత్తపేట గిరిధారి మిత్రమండలి ఆధ్వర్యంలో శ్రీ సీతారామ టెక్స్టైల్స్, గార్లపాటి రూలింగ్ మిల్లు సౌజన్యంతో ఆదివారం వృద్ధులకు బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ జరిగింది. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు బవిరి శెట్టి శ్రీనివాసరావు, కార్యదర్శి పలకలూరు శివరావు, డిండు రాజశేఖర్, జుజ్జురి శివకుమార్ పబ్లిశెట్టి సంజీవరావు గార్లపాటి రోశయ్య పిఎస్ఆర్ గుప్తా సింగంశెట్టి ఆంజనేయులు పాల్గొన్నారు

## శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయ అభివృద్ధికి దాత విరాళం 1,01,116 రూపాయలు..



**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** దుగ్గిరాల మండల పరిధిలోని కంఠంరాజు కొండూరు గ్రామంలో గల శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయ అభివృద్ధికి ఈ సక్కూరు నీలిమ విరాళం నుఅందజేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఆలయ అభివృద్ధికి. ఆదివారం ఒక లక్ష వేయి నూట పదహారు రూపాయలు విరాళ మును అందజేశారని ఈవో తెలిపారు. ఆలయ మర్యాదలతో దాతను సత్కరించి అమ్మవారి చిత్రపటంను తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు ఫౌండర్ ట్రస్ట్ దేవ భక్తుని రంగ ప్రసాద్ ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## ఐ.ఎం.ఏ కార్యవర్గం ఎన్నిక



**తెనాలి టౌన్ న్యూస్:** ఇండియన్ మెడికల్ అసోసియేషన్, తెనాలి శాఖ, 2024-25 సంవత్స రానికి నూతన కార్యవర్గం ఎన్నిక నిర్వహించారు. స్థానిక బోసురోడ్డు లోని అసోసియేషన్ కార్యాలయంలో,జరిగిన ఈ కార్యక్రమానికి, ఎన్నికల పరిశీల కులుగా, డా౹౹చందు సాంబశివుడు, డా౹౹జి. నాగేశ్వరరావు, డా౹౹ఎం.వి. సత్యనారాయణ వ్యవహరించారు. అధ్యక్ష,ఉపాధ్యక్ష,కార్యదర్శి, లుగా, డా౹౹కే. అనిల్ కుమార్, డా౹౹వి. పావని ప్రియాంక, డా౹౹జి. మధు ప్రభాకర్, సహాయ కార్యదర్శి గా డా౹౹కే. శ్యాం ప్రసాద్, కోశాధికారి గా డా౹౹చందు ఉదయభాస్కర్ లు ఎన్నికయినారు.

# రాజకీయ ఘనాపాటి," ఆలపాటి "



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** తెలుగుదేశం పార్టీ స్థాపకులు ఎన్టీఆర్ కు అత్యంత సన్నిహితులుగా. ఉన్నారు. అదేవిధంగా ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలిసి రాజకీయ ప్రయాణం కొనసాగిస్తూ పార్టీలో కీలక నేతగా గుర్తింపు పొందారు. 2019 నుంచి 2024 వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తెదేపా పిలుపుఇచ్చిన . పలు ఆందోళన కార్యక్రమాల్లో ఆయన పాల్గొని పార్టీకి వెన్నుదన్నుగా నిలిచారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేయనున్న ఆలపాటి రాజా ను గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆయనను పట్టభద్రుల ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించేందుకు ఉమ్మడి గుంటూరు, కృష్ణాజిల్లాలో. ఉన్న కూటమి ఎమ్మెల్యేలు గుమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. ఈ రెండు జిల్లాల్లో ఇప్పటికే పెద్ద ఎత్తున ఆలపాటి ఫ్లెక్సీలు, వెలిశాయి. ఆయన అనుచరులు గ్రామాల్లో తిరుగుతూ పట్టభద్రులను ఓటర్లుగా చేర్పించేందుకు పెద్ద ఎత్తున సన్నాహాలు చేస్తున్నారు. ఆయన తన రాజకీయ జీవితంలో తెనాలి, వేమూరు నియోజకవర్గాల నుండి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది మంత్రిగా పనిచేశారు. ఈసారి ఉమ్మడి గుంటూరు, కృష్ణాజిల్లాలో పట్టభద్రుల స్థానం నుంచి పోటీచేసి తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. అయితే తెదేపా నేతలు, రాజకీయ పరిశీలకుల అభిప్రాయం ప్రకారం ఆయన ఎన్నిక నల్లేరుపై నడకే అవుతుందనటంలో. ఎలాంటి సందేహం లేదు.

**బాల్యం, కుటుంబ నేపథ్యం**

ఆలపాటి రాజేంద్రప్రసాద్.. 1960 ఫిబ్రవరి 4వ తేదీన గుంటూరు జిల్లాలో ఆలపాటి శివరామకృష్ణ దంపతులకు జన్మించారు. ఆయన ప్రాథమిక, ఉన్నత విద్య గుంటూరు జిల్లాలోనే కొనసాగింది. ఆయన తండ్రి శివరామకృష్ణ ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు. స్టూడెంట్ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సెక్రటరీగా పని చేశారు. ప్రముఖ లీడర్ గా ఆయన రాజకీయాల్లో కొనసాగారు. ఇలా తండ్రిని చూస్తూ ఆయన కూడా రాజకీయాలపై ఆకర్షితులై ఆసక్తి పెంచుకున్నారు. అలా చదువుకునే రోజుల్లో స్టూడెంట్ ఫెడరేషన్ లో యాక్టివ్ గా పని చేసి అప్పటి యువతలో విశేష గుర్తింపు పొందారు. ఆయన సమాజసేవతోపాటు చదువులో కూడా ముందుండేవారు. ఆయన ఎల్ఎల్ బీ పూర్తి చేసిన తరువాత 1985లో హైదరాబాద్ వచ్చారు. ప్రముఖ సీనియర్ లాయర్ మువ్వా చంద్రశేఖర్ దగ్గర జూనియర్ గా చేరి న్యాయ శాస్త్రంలో మంచి మెలుకువలు నేర్చుకున్నారు. చంద్రశేఖర్ ఆనాటి సీఎం ఎన్టీఆర్, టీడీపీకి సంబంధించిన కేసులను వాదించేవారు. ఈ సమయంలో ఆ కేసులన్నీ వాదించే టీంలో ఆలపాటి రాజేందర్ లాయర్ గా చేరారు. ఈ సమయంలోనే సీనియర్ ఎన్టీఆర్ తో పరిచయం ఏర్పడింది. ఆలపాటి వ్యక్తిగతం పరిశీలిస్తే.. ఆయన భార్య పేరు మాధవి. వీరికి ఇద్దరు సంతానం ఉన్నారు.

**రాజకీయ ప్రస్థానం ఇలా..** ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ తండ్రి శివరామకృష్ణకు ఎన్టీఆర్ అంటే పిచ్చి.. ఆయన పార్టీ కోసం తన సొంత ఇంటిని, అలాగే ఆయనకు వచ్చే పింఛన్లు కూడా పార్టీకి విరాళంగా ఇచ్చారు. ఈ విషయంలో ఆలపాటి కూడా తన తండ్రి బాటలో నడిచారు. తెలుగుదేశం పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చిన ఆయన పార్టీలో వివిధ హోదాల్లో పని చేశారు. 1994లో జరిగిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో వేమూరు నియోజకవర్గం నుండి తొలిసారిగా ఎమ్మెల్యేగా పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో గెలిచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఇక 1999లో రెండోసారి కూడా అదే నియోజకవర్గంలో వరుసగా రెండోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాడు. ఆ సమయంలో అంటే..(22 అక్టోబర్ 1999 నుండి 26 నవంబర్ 2001 వరకు) చంద్రబాబు మంత్రివర్గంలో సాంకేతిక విద్యాశాఖ మంత్రిగా పని చేశాడు. ఈ సమయంలోనే రాష్ట్రంలో ఎన్నో పెద్ద పెద్ద ఇంజనీరింగ్ కాలేజీలు స్థాపించారు.కానీ, ఆ తరువాత 2004లో జరిగిన ఎన్నికల్లో ఆలపాటి. ఓటమిపాలయ్యాడు. ఆ తర్వాత జరిగిన నియోజకవర్గాల పునర్విభజనలో వేమూరు ఎస్సీలకు రిజర్వ్ చేశారు. దీంతో ఆయన తన రాజకీయ ప్రయాణాన్ని తెనాలి నియోజకవర్గ నుంచి సాగించారు. నిత్యం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కరం కోసం పోరాటం చేసేవారు. కానీ, 2009 ఎన్నికల్లో పోటీ చేసినా గెలుపొందలేదు. ఆ తరువాత 2014 ఎన్నికల్లో రాష్ట్ర విభజనతో కాంగ్రెస్ పార్టీపై విసుగు చెందిన ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఓడించారు. ఈ ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ టిడిపికి బలమైన పోటీ ఇచ్చింది. టిడిపి తరఫున ఆలపాటి నిలబడితే వైసీపీ తరఫున అన్నాబత్తిని శివకుమార్ నిలబడ్డారు. ఎన్నికల్లో ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపొందారు. ఇక 2019 ఎన్నికల్లో టిడిపి తరఫున ఆలపాటి పోటీలో నిలవగా వైసీపీ తరఫున అన్నాబత్తిని శివకుమార్ నిలిచారు. ఎన్నికల్లో వైసీపీ గెలిచింది.

ఇక 2024 ఎన్నికల్లో తెనాలి నుంచి టిడిపి తరఫున ఆలపాటి రాజా పోటీ చేయాలని భావించారు. కానీ , ఏపీలో రాజకీయ పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి జనసేన టిడిపి పొత్తుతో ముందుకు వెళుతున్నాయి. చాలామంది ఇరు పార్టీల నాయకుడు తమ సీట్లు త్యాగం చేయవలసిన పరిస్థితి వచ్చింది. ఈ నేపథ్యంలో తెలుగు దేశం పార్టీకి చెందిన రాజేంద్ర కాకుండా జనసేనలో కీలక నాయకుడు నాదెండ్ల మనోహర్ కి టిక్కెట్ కేటాయించారు. ఈ ఎన్నికల్లో పార్టీ గెలిస్తే..ఆయనకు నియోజకవర్గంలో తగిన ప్రాధాన్యత కల్పిస్తామని తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు, పలువు సీనియర్ నాయకులు ఆలపాటికి హామిఇచ్చారు. ఈ మేరకు ప్రస్తుతం ఆయనను ఎమ్మెల్సీ పట్టబద్రుల స్థానం నుంచి పోటీ చేసేందుకు తెదేపా అధిష్టాన వర్గంతెదేపా అధిష్టాన వర్గం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఆలపాటి తన ఎన్నికల వ్యూహాన్ని మరోసారి పక్కగా రచిస్తున్నారు. ఇదిలా ఉండగా తెలుగుదేశం పార్టీ అధిష్టాన వర్గం ఇప్పటికే ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ను భారీ మెజార్టీతో. గెలిపించాలని, కృష్ణ, గుంటూరు ఉమ్మడి జిల్లాలోని కూటమి ఎమ్మెల్యేలను ఆదేశించింది. ఈ దిశగా ఎమ్మెల్యేలు అడుగులు వేస్తున్నారు.

## పౌరుల ప్రాథమిక హక్కుకు రక్షణ కల్పిస్తాం

**జాతీయ పౌర హక్కుల.కమిషన్. యాక్టింగ్ చైర్ పర్సన్ విజయభారతి నయాని వెల్లడి**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** భారత రాజ్యాంగంలో దేశ పౌరులకు కల్పించిన హక్కులకు భంగం ఏర్పడితే మానవ హక్కుల కమిషన్ వెంటనే తగు చర్యలు తీసుకుని పౌరులకు ప్రాథమిక హక్కులు కల్పిస్తుందని జాతీయ పౌర హక్కుల కమిషన్ యాక్టింగ్ ఛైర్ పర్సన్ విజయ భారతి సయాని అన్నారు. శనివారం సాయంత్రం స్థానిక భారతీయ విద్యా భవన్ లో ఇండియన్ నేషనల్ ట్రస్ట్ ఫర్ ఆర్ట్ మరియు కల్చరల్ హెరిటేజ్ (ఇంటాక్) చాప్టర్ గుంటూరు, భారతీయ విద్యా భవన్స్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన మానవ హక్కుల అవగాహన శిబిరంలో జాతీయ పౌర హక్కుల కమిషన్ యాక్టింగ్ ఛైర్ పర్సన్ విజయ భారతి సయాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ మానవ హక్కుల కమిషన్ యాక్టింగ్ చైర్ పర్సన్ విజయ భారతి సయాని మాట్లాడుతూ బాల్యంలో అప్పటి సమాజ పరిస్థితులలో కొనసాగిన చదువు, వివాహం అనంతరం ఉన్నత విద్యాభ్యాసం నుంచి న్యూ డిల్లీలో జాతీయ మానవ హక్కుల కమిషన్ యాక్టింగ్ ఛైర్ పర్సన్ గా నియామకం వరకు చేసిన సమాజహిత కార్యక్రమాలు, ఎదుర్కోన్న సమస్యలు, వాటిని అధిగమించేందుకు చేసిన ప్రయత్నాలను వివరించారు. సమాజంలో మహిళల సాధికారత వారి చేతుల్లోనే ఉందన్నారు. మహిళలు వారిలో నైపుణ్యాలను పూర్తి స్థాయిలో వినియోగించుకుంటే వారిని సమాజం గుర్తిస్తుందన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రజలకు అందించే బాధ్యత ప్రభుత్వ శాఖలకు ఉంటుందన్నారు. హక్కులు ఉల్లంఘన జరిగినప్పుడు సంబంధిత ప్రభుత్వ శాఖలకు ఫిర్యాదు చేసినా సమస్య పరిష్కారం కాకపోతే పౌరులు జాతీయ మానవ హక్కుల కమిషన్ కు ఆన్ లైన్, ఆఫ్ లైన్ లోను ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఎన్ హెచ్ ఆర్ సీ కి అందించిన ఫిర్యాదులపై వివరణ కోరుతూ సంబంధిత రాష్ట్ర ఉన్నతాధికారులు, సంబంధిత శాఖల రాష్ట్ర ఉన్నతాధికారులకు నోటీసులు జారీ చేసి మూడు నుంచి నాలుగు వారాల్లో చర్యలు తీసుకొని నివేదిక అందించాలని



ఆదేశించటం జరుగుతుందన్నారు. చర్యలు తీసుకోవటం జాప్యం చేస్తే సంబంధిత వ్యక్తులకు సమన్లు జారీ చేసే అధికారం ఎన్ హెచ్ ఆర్ సీ కి ఉందన్నారు. ప్రభుత్వ, ప్రవేటు సంస్థలలో జరిగిన మానవ హక్కుల ఉల్లంఘన సంఘటనలను సుమోటోగా తీసుకొని నోటీసులు జారీ చేయటం జరుగుతుందన్నారు. కొన్ని సంఘటలపై ఎన్ హెచ్ ఆర్ సీ ప్రత్యేక బృందాలతో విచారణ చేయిస్తుందని, ఆకస్మికంగా తనిఖీలు చేసే అధికారం ఉంటుందన్నారు. వివిధ సందర్భాల్లో ఎన్ హెచ్ ఆర్ సీ తనిఖీల చేసి చర్యలు తీసుకున్న కొన్ని సంఘటనలను వివరించారు. దేశ పౌరులకు విద్యాహక్కు, సమానత్వపు హక్కు, మహిళల హక్కులు, బాలుర హక్కులు, కార్మికుల హక్కులు వంటి తదితర ప్రాథమిక హక్కులకు ఎవరైనా విఘాతం కల్గిస్తే జాతీయ మానవ హక్కుల కమిషన్ ను సంప్రదించాలని, ఫిర్యాదును స్వీకరించి వెనువెంటనే పరిష్కారం దిశగా కమిషన్ చర్యలు తీసుకుంటుందన్నారు. అనంతరం వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు తెలియజేసిన అంశాలపై జాతీయ మానవ హక్కుల కమిషన్ యాక్టింగ్ చైర్ పర్సన్ విజయభారతి సయాని దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంటాక్ సంస్థ రాష్ట్ర కన్వీనర్ ఎస్వీఎస్ నారాయణ, ఇండియన్ రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ పి రామచంద్రరాజు, ప్రజా సంఘాల ప్రతినిధులు, విద్యావేత్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నృత్యప్రదర్శనలో అలరిస్తున్న తెనాలి కళాకారిణి



**తెనాలి మేజర్ న్యూస్:** అక్టోబర్ 13వ తేదీ నుండి 20వ తేదీ వరకు ద్వారకాతిరుమల దేవస్థానం వారి నిర్వహణలో ఘనంగా జరుగుతున్న "ఆశ్వయుజ మాస తీరు కళ్యాణ మహోత్సవములు" లో భాగంగా జరుగుతున్న సాంస్కృతిక కార్యక్రమాలలో పట్టణానికి చెందిన ప్రముఖ కూచిపూడి యువనర్తకి,కుమారి ఆరాధ్యుల తేజస్వి ప్రఖ్య శిష్యబృందం కుమారి యనమదల రీతిక,, కుమారి ఆరిశెట్టి ఐశ్వర్య, కుమారి మునిపల్లి పావని, కుమారి మునిపల్లి భవానీలు అన్నమాచార్య కీర్తనలకు చేసిన కూచిపూడి నృత్యప్రదర్శన, తిలకించడానికి విచ్చేసిన ఆహుతులను అలరించింది....ద్వారకా తిరుమలలోని కళావేదికపై ఈరోజు అనగా 20వ తేదీ ఆదివారం సాయంత్రం 5.00 గంటల నుండి 6.00గంటల వరకు జరిగిన ఈ కూచిపూడి నృత్యప్రదర్శన అధికారుల మన్ననలను అందుకుంది...అనంతరం దేవస్థానం అధికారులు సిబ్బంది నృత్యగురువు తేజస్వి ప్రఖ్య శిష్యబృందంకు స్వామివారి ప్రసాదాలను అందచేసారు.... నెలరోజుల్లో ప్రతిష్టాత్మక కాణిపాకం బ్రహ్మోత్సవాలలో,తిరుమల బ్రహ్మోత్సవాలలో,పైడితల్లి అమ్మవారి సిరి మానోత్సవంలో, ద్వారకాతిరుమల బ్రహ్మోత్సవాలలో తన శిష్యబృందంచే నృత్య ప్రదర్శన చేయించిన ప్రఖ్యను పట్టణ ప్రముఖులు శ్రీ అభినందించారు....

## తెనాలిలో రూ.1.25 కోట్ల తో నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

(మొదటిపేజీ తరువాయి)

పథకాన్ని దీపావళి నుండి ప్రారంభిస్తాం. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్ల ఉచితంగా అందివ్వనున్నాం. ఏడాదికి మూడు వేల కోట్ల రూపాయలు ఖర్చవుతుంది వచ్చే క్యాబినెట్ లో ఈ పథకానికి అనుమతి తీసుకుంటాం. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా గ్యాస్ సిలెండర్ల పంపిణీ ఉంటంది. కూటమీ ప్రభుత్వం పారదర్శక పాలన అందిస్తుంది.

## ఫీజు రీయింబర్స్మెంట్ ఎప్పుడు...?

(మొదటిపేజీ తరువాయి)

అప్పులు చేసి కళాశాలలకు ఫీజులు చెల్లించే పరిస్థితి ఏర్పడింది. రాష్ట్రవ్యాప్తంగా రూ.వేల కోట్లు బకాయిలు ఉండిపోయాయి. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వంపై విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఇక నుంచైనా సాంకేతిక విద్య సక్రమంగా అందుతుందని భావించారు. కానీ పరిస్థితులు అందుకు భిన్నంగా కనబడుతున్నాయి. వచ్చే నవంబర్, డిసెంబర్ నెలలో సెమిస్టర్ ఎగ్జామ్స్ ఉండటం వల్ల పరీక్ష ఫీజు రుసుమును ఆయా యాజమాన్యాలు కట్టించుకోవడం నిలుపుదల చేశాయి. రియంబర్స్మెంట్ పథకంపై ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పష్టత లేకపోవడంతో పరీక్ష ఫీజు కట్టించు కోవాలంటే ట్యూషన్ ఫీజు కచ్చితంగా చెల్లించాల్సిందే అంటూ ఆయా యాజమాన్యాలు ఒత్తిడి చేస్తున్నాయి. మొదటి సెమిస్టర్ పరీక్షలు రాయాలంటే కనీసంగా రూ.30 వేల నుంచి రూ.50 వేలైనా చెల్లించాల్సిందే అంటూ స్పష్టం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే స్పందించి ఫీజు రియంబర్స్మెంట్ పథకం పై త్వరగా నిర్ణయం తీసుకోవాలని పేద విద్యార్థులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

**ప్రభుత్వం వెంటనే స్పందించాలి ...**



విద్యా సంవత్సరం ప్రారంభించి ఇప్పటికే ఐదు నెలలు కావస్తుంది. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడి ఐదు నెలలు అవుతుంది. మరో రెండు నెలల్లో సెమిస్టర్ పరీక్షలు జరగబోతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఇంజనీరింగ్, ఫార్మసీ, డిగ్రీ కళాశాలలో చదివే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ ఎప్పుడు ఇస్తాము.. ఎంత ఇస్తాము అనే దానిపై స్పష్టత లేకపోవడంతో యాజమాన్యాల నుంచి ఒత్తిళ్లు ఎక్కువయ్యాయి. ఫీజు రియంబర్స్మెంట్ మీట్ పథకంపై విద్యార్థుల్లో ఆందోళన నెలకొంది. ఆయా కళాశాలల నుంచి ట్యూషన్ ఫీజు చెల్లించాల్సిందిగా ఒత్తిళ్లు ఎక్కువయ్యాయి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఈ పథకం పై వెంటనే సానుకూలమైన నిర్ణయం తీసుకోవాలి.

**– కోట సాయికుమార్, ఎస్ఎఫ్ఐ పల్నాడు జిల్లా కన్వీనర్.**

## నేటి నుండి పోలీసు అమరవీరుల వారోత్సవాలు

### పల్నాడు జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** ప్రతీ ఏటా నిర్వహించుకునే పోలీసు అమర వీరుల వారోత్సవాలు ఈనెల 21 నుండీ 31 వరకు నిర్వహిస్తున్నట్లు పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాస రావు ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ కంచి శ్రీనివాసరావు మాట్లాడుతూ అమరులైన పోలీసులను స్మరించుకుంటూ వారి సేవలను కొనియాడుతూ ఈ వారోత్సవాలను ఘనంగా నిర్వహించేలా జిల్లా పోలీసుశాఖ సిద్ధమయ్యిందన్నారు. ఈనెల 21వ తేదీ నుండీ 31 వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్ల పరిధుల్లో ఈ వారోత్సవాలు నిర్వహించనునామన్నారు. విధి నిర్వహణలో అసువులు బాసిన అమర పోలీసుల్ని గుర్తు చేసుకోవడంతో పాటు సమాజంలో కీలకమైన పోలీసుల పాత్ర, విధులు, త్యాగాలు గురించి ప్రజల్లో అవగాహన తీసుకురావడమే ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశమని చెప్పారు. 21న కోడెల శివప్రసాద్ స్టేడియంలో అమరవీరుల సంస్మరణ దినం మరియు స్మృతి పరేడ్, పోలీసు అమరులకు నివాళులు, శ్రద్ధాంజలి ఘటించటం జరుగుతుందన్నారు. ఈ నెల 25వ తేదీ నుండి నుండి 29 వరకు జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ తో పాటు సబ్ డివిజన్ కార్యాలయాలు, పోలీసు స్టేషన్‌ల స్థాయిలో ఓపెన్ హౌస్, రక్త దానాలు లు, వైద్య శిబిరాలు నిర్వహించి సామాజిక సేవను చాటనునామని చెప్పారు. ఓపెన్ హౌస్ నందు పోలీసులు నిత్యం వినియోగించే ఆయుధాలు, సాధనాలు, పరికరాలను ప్రదర్శించి విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పిస్థామన్నారు. అదే విధంగా పోలీసు స్టేషన్ల రికార్డుల నిర్వహణ గురించి తెలియజేయటం జరుగుతుందని వివరించారు.


## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన : అభిషేక్



**వినుకొండ మేజర్ న్యూస్ :** వరల్డ్ ఆస్టియోపోరోసిస్ డే సందర్భంగా నిర్వచిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించినందుకు ఆనందంగా ఉందని వినుకొండ శ్రీ దత్త సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు తెలిపారు. వైద్యశాలలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎంఎస్ ఆర్థో, జాయింట్ రీప్లేస్ మెంట్ అర్థోస్కోపిక్ సర్జన్ డాక్టర్ అభిషేక్ మాట్లాడుతూ వైద్యశాలలో రెండు వేల విలువైన వైద్యాన్ని ఉచితంగా అందించామని, అనేక మందికి వారి ప్రస్తుత పరిస్థితి ల పై అవగహన సైతం కల్గిచమన్నారు. బిఎండి అనే పరీక్ష నిర్వహించి, వచ్చిన పేషెంట్లు అందరికీ, వారి యొక్క ఎముకల ధృఢత్వం మరియు ఎముకల పటిష్టత గురించి ఆయన తగు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా అవసరమైన వారికి ఆపరేషన్ కోసం సజెషన్ చేశామన్నారు. సదవకాశాన్ని పరిసర ప్రాంత ప్రజలు వినియోగించు కోవడంపై, సంబంధిత వైద్యులు హర్షం వ్యక్తం చేశారు. ఇంతటి అవకాశం కల్పిచిన శ్రీ దత్త హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణ కాంత్ గార్లపాటి, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ జ్ఞానేశ్వరి గార్లపాటి తదితర సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ నేటి ఒపి 250పె మించిన స్పందన రావడంపై ఆనందం వెల్లడించారు.

## ఇంటర్నేషనల్ హాఫ్ మారథాన్ పోటీలలో వినుకొండ వాసి అబ్దుల్లా ప్రతిభ






**వినుకొండ మేజర్ న్యూస్ :** శ్రీనగర్ జమ్మూ కాశ్మీర్ లో జరిగిన ఇంటర్నేషనల్ హాఫ్ మార్థాన్ 20 24 లో వినుకొండ కు చెందిన యువ క్రీడాకారుడు షేక్ అబ్దుల్లా పాల్గొని తన కిరీటంలో మరో కలికితు రాయిని పదిల పరుచుకున్నాడు. పరుగుల పోటీలో తన స్థానాన్ని తానే పదిలపరుచు కున్నాడు. ఈ పోటీలో కెన్యా, చైనా, నేపాల్, స్వీడన్ యూఏఈ దేశాల పోటీదారులు పాల్గొన్నారు. ఆదివారం తెల్లవారుజామున నాలుగు గంటలకు ప్రారంభమైన పోటీలలో ఒకటి, రెండు మూడు స్థానాలు కెన్యా దేశ క్రీడాకారులు సాధించుకోగా, నాలుగు, ఐదు, ఆరు, ఏడు, ఎనిమిది, తొమ్మిది స్థానాలు వివిధ దేశాల వారు సాధించు కున్నారు. మన భారతదేశం నుండి పాల్గొన్న మొత్తం క్రీడాకారులలో పల్నాడు జిల్లా వినుకొండ వాసి అయినా షేక్ అబ్దుల్లా 10 వ స్థానం సాధించి వినుకొండకు, మన రాష్ట్రానికి ఆ పోటీలలో పేరు ప్రఖ్యాతులు సాధించుకొని వస్తున్నాడు. అబ్దుల్లా మాట్లాడుతూ ఇటీవల తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తన పట్ల చూపిన శ్రద్ధ మరింత స్ఫూర్తిని ఇచ్చిందని, ఇదే స్ఫూర్తితో మున్ముందు రాబోయే ఒలంపిక్స్‌లో పాల్గొని దేశానికి మరిన్ని పథకాలు సాధించి తీసుకొస్తానని అన్నారు. అదేవిధంగా నన్ను ప్రతిరోజు పర్యవేక్షిస్తూ, సంప్రదింపులు చేస్తున్న మా అన్నయ్య లాంటి ఎండి కరీముల్లా మరియు నాకు ఎంతో సహాయ సహకారాలు అందిస్తున్న ఎమ్మెల్యే జీవి. ఆంజనేయులు కి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానన్నారు.

## ఘనంగా ముగిసిన నారా చంద్రబాబు నాటకోత్సవాలు





**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రేరణా ఆశయాలతో స్వర్గీయ నందమూరి తారక రాముని దివ్య ఆశీస్సులతో కనుమరుగవుతున్న కళలకు జీవం పోస్తూ రాష్ట్ర సృజనాత్మక సాంస్కృతిక సమితి, అభినయ థియేటర్ ట్రస్ట్, ఠాగూర్ మెమోరియల్ ట్రస్ట్, యశోద ఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో గుంటూరు విజ్ఞాన మందిరంలో మూడు రోజుల నుండి జరుగుతున్న "నారాచంద్రబాబు నాయుడు నాటకోత్సవాలు "శనివారం రాత్రితో ముగిశాయి. ఈ సందర్భంగా హైదరాబాద్ కళాంజలి వారి "రైతే రాజు" తోపాటు తిరుపతి మరియు కాకినాడ శృంగార వల్లభ ఆర్ట్స్ వారి " కబ్జా " నాటకాలు మనలో వున్న మానవత్వాన్ని మేల్కొపేలా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఘజల్ శ్రీనివాస్ ముఖ్య అతిధిగా పాల్గొనటమే కాకుండా అద్భుతంగా ఘజల్స్ ఆలపించారు. వీరితో పాటుగా డాక్టర్ రామరాజు శ్రీనివాసరావు, మానాపురం సత్యనారాయణ, జానీబాషా, తెలుగుదేశం పార్టీ మహిళా రాష్ట్ర అధికార ప్రతినిధి గద్దె లక్ష్మీ, హైకోర్ట్ అడ్వకేట్ తూము వేణు, పి. రామచంద్ర రాజు, క్రోసూరి సుబ్బారావులు ఆత్మీయ అతిధులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని అభినయ శ్రీనివాస్ గద్దె నిర్వహించారు. చివరిగా నాటికల పోటీలకు హాజరైన అతిధులను ఘనంగా సన్మానిచ్చారు.

## అడిగి వెంటనే పేదల కోసం సీఎంఆర్ఎఫ్ సాయం : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన గడిచిన నాలుగు నెలలుగా ఆపదలో, అవసరంలో ఉన్న వారు అడిగి వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆపన్నహస్తం లభిస్తుందని చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ఎమ్మెల్యేను కలవాలి అంటేనే నెలలు తరబడి తిరగాల్సిన పని లేదని, అయినా సాయం అందుతుందో లేదో అన్న ఆందోళనతో నిరీక్షించాల్సిన పరిస్థితులు మారాయన్నారు. ఎన్ని ఇబ్బందులున్నా ముఖ్యమం త్రి సహాయ నిధి నుంచి అడిగి వారికి లేదనుకుండా సాయం చేస్తున్న సీఎం చంద్రబాబుకు ఎంతో మంది చిన్నారులు, విధివంచితులకు ప్రాణదాతగా నిలుస్తున్నారన్నారు. చిలకలూరిపేట నియోజకవర్గానికి చెందిన 8మంది లబ్ధిదారులకు రూ.6.91 లక్షల విలువైన ముఖ్యమంత్రి ఆర్థిక సహాయనిధి చెక్కులను ఆదివారం ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అందజేశారు. చిలకలూరి పేటలోని క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వారందరికి చెక్కులు పంపిణీ చేశారు. చిలకలూరిపేటకు చెందిన గ్రంధి లక్ష్మీపార్వతికి రూ.51,310, బొందిలి నాగప్రసన్నబాయికి రూ.40,600, గణపవరానికి చెందిన కోమటినేని పావనికి రూ.1.50 లక్షలు, లింగంగుంట్లకు చెందిన మద్దుకూరి రమాదేవికి రూ.95,601, గజ్జల శివకుమార్‌కు రూ.25 వేలు, కావూరుకు చెందిన నాయుడు శ్రీనివాసరావుకు రూ.75 వేలు, అప్పాపురానికి చెందిన ఆరేటినాగేశ్వరరావుకు రూ.1,51,333, దింతెనపాడుకు చెందిన అత్తోట రామారావుకు రూ.1,02,619 విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని, ఆపరేషన్ చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కులను అందించామన్నారు. గత వైసీపీ పాలనలో సీఎం సహాయ నిధి కింద ఎవరికి సాయం అందేది కాదన్నారు. కొన్ని సందర్భంగాల్లో వైకాపా ప్రభుత్వం ఇచ్చిన చెక్కులు చెల్లవని ఆస్పత్రులు తిప్పి పంపిన విషాదాలు కూడా చూశామన్నారు. కానీ ఆ పరిస్థితి పూర్తిగా మార్చుతు సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతీ పేదవాడికి సీఎంఆర్ఎఫ్ కింద సాయం అందుతుందన్నారు. ఆపదకాలంలో ఆదుకునే సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## సగం ఆస్తి రాసిస్తా - పోతుల శంకర్





**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** కాపు కల్యాణ మండప నిర్మాణానికి తన ఆస్థిలో సంగం ఆస్తిని రాసిస్తానని నరసరావుపేట నియోజకవర్గ శ్రీ కృష్ణ దేవరాయ కాపు సంఘం నూతన అధ్యక్షునిగా నియమితులైన పోతుల శంకర్ అన్నారు. నరసరావుపేట నియోజకవర్గ శ్రీ కృష్ణ దేవరాయలు కాపు సంఘం కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవ వేడుకలు ఆదివారం స్థానిక జమ్మిందార్ ఫంక్షన్ హాల్లో వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు-సుధారాజేశ్వరిల కు కాపు సంఘం నేతలు ఘన స్వాగతం పలికారు. గతంలో కాపు సంఘం అధ్యక్షుడిగా యర్రంశెట్టి బాబ్జి కొనసాగగ నేడు ఆ పదవిని పోతుల శంకర్ చేపట్టారు. ముందుగా ప్రమాణస్వీకార మహోత్సవాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించి దివంగత నేత వంగవీటి మోహన్ రంగ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే

### పమాణ స్వీకారానికి కదం తొక్కిన కాపు ప్రజానీకం

డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు మాట్లాడుతూ కాపు, తెలగ, బలిజ అందరం అన్నదమ్ములాంటి వాళ్ళమన్నారు, ఈ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడటానికి కాపులు చాలా కీలక పాత్ర పోషించారని చెప్పారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రాష్ట్ర భవిష్యత్తు కోసం కూటమి ప్రభుత్వం ఏర్పడటానికి ప్రధాన కారణమని పేర్కొన్నారు. నరసరావుపేటలో 20 సంవత్సరాల తర్వాత భారీ మెజార్టీతో నన్ను గెలిపించారని ఆనంద వ్యక్తం చేశారు. కాపు సంక్షేమం, కాపు హాస్టల్ నిర్మాణానికి తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లో కాపులు మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిచ్చారు. దానికి అందరూ కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కాపు సంఘం అధ్యక్షులు పోతుల శంకర్ మాట్లాడుతూ కాపుల్లో ఎంతోమంది వెనకబడిన వర్గాలు ఉన్నారని వారందరికీ ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు అండగా నిలవాలని కోరారు. కాపుల్లో ప్రతి నాయకుడు కాపు సంఘం అభివృద్ధి కోసం పనిచేయాలని తెలిపారు. సంఘాన్ని అడ్డం పెట్టుకొని సొంత వ్యాపారాలు అభివృద్ధి కోసం కులాన్ని వాడుకోవద్దని కొంతమంది నేతలకు చురకలు అంటించారు. ఏది ఏమైనా కొత్త కమిటీ అందరూ కలిసికట్టుగా పనిచేసి కాపు కళ్యాణ మండపం నిర్మాణానికి అలాగే పేద విద్యార్థులకు ఉచిత స్కాలర్ షిప్పులు ఇచ్చేలా మన మనమందరం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి తరలివచ్చిన కాపు ప్రజానీకానికిఅయన కృతజ్ఞతలు తెలియజేశారు. తదానంతరం కావు సంఘం అధ్యక్షునిగా పోతుల శంకర్, ప్రధాన కార్యదర్శిగా మంచాల వెంకట తిరుపతిరావు, కోశాధికారిగా యతిరాజు రామమోహనరావులతో పాటు కార్యవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని కాపు సోదర సోదరి మణులు పాల్గొన్నారు.

# పల్లె పండుగ కార్యక్రమంతో గ్రామాల అభివృద్ధి





**మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**

**కారంపూడి మేజర్ న్యూస్ :** దేశానికీ పట్టుకొమ్మలు పల్లెటూర్లు గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం దేశం సుబిక్షంగా ఉంటుందని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి. బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఆదివారం పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా మండలంలోని వేపకంపల్లి గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో అయన పాల్గొన్నారు. అనంతరం పెద్దకొదమగుండ్ల గ్రామంలో జాతీయ ఉపాధిహామీ పథకం కింద నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో అయన పాల్గొన్నారు. అనంతరం గాదెవారిపల్లి గ్రామంలో సీసీ రోడ్డు ఏర్పాటుకు శంకుస్థాపన చేసారు. అనంతరం కారంపూడిలోని మండల పరిషత్ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు పల్లె పండుగ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద గ్రామాల అభివృద్ధికి చక్కటి అవకాశమని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బోల్నేడి. శ్రీనివాసరావు, టీడీపీ సీనియర్ నాయకులు పంగులూరి. అంజయ్య, గోళ్లా. సురేష్, చప్పిడి. రాము, జనసేన మాచర్ల నియోజకవర్గ సమన్వయకర్త బుసా. రామాంజనేయులు, కర్నా. సైదారావు, పంగులూరి. పుల్లయ్య, గోరంట్ల. నాగేశ్వరరావు, కారంపూడి పట్టణ అధ్యక్షులు కటికల. బాలకృష్ణ, తండా. మస్తాన్ జానీ, టీడీపీ నాయకులు చిరుమామిళ్ల. శ్రీనివాసరావు, బీజేపీ నాయకులు శెట్టి. హనుమంతరావు, కాల్వ. పేరయ్య, కారంపూడి ఇంచార్జి సర్పంచ్ సరస్వతిభాయి బాలునాయక్, ఎస్పీఆర్ కృష్ణ, హన్నేసా, మాజీ ఎంపీపి నాగుల్ నాయక్, ఎంపీడిఓ శ్రీనివాసరెడ్డి, ఈఓపిఆర్డి సత్యప్రసాద్, ఉపాధిహామీ పథకం అధికారులు తదితర టీడీపీ,బీజేపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# ఒడియరాజుల ఆధ్వర్యంలో ముగిసిన కంటి వైద్య శిబిరం




**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నరసరావుపేట పట్టణ ఒడియరాజుల సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ రామలింగారెడ్డి మాక్స్ విజన్ కంటి వైద్యశాల సహకారంతో పల్నాడు జిల్లా వడ్డెర సంఘం నాయకులు తిరుమలకొండ నరసింహారావు సారథ్యంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ చెంచురెడ్డి మరియు హాస్పటల్ సిబ్బంది పాల్గొని రోగులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమలకొండ నరసింహారావు మాట్లాడుతూ నరసరావుపేట పట్టణ వడ్డెర కమ్యూనిటీ భవనంలో ఈరోజు జరిగిన ఉచిత కంటి వైద్యశిబిరంలో చుట్టుపక్కల ప్రజలు అధిక సంఖ్యలో శిబిరాన్ని వినియోగించుకున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే ఈ కార్యక్రమానికి సహకరించి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినటువంటి డాక్టర్ రామలింగారెడ్డి మాక్స్ విజన్ కంటి వైద్యశాల వారికి నరసరావుపేట పట్టణ ఒడియ రాజుల సంఘం తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నానని చెప్పారు. అనంతరం డాక్టర్ చెంచురెడ్డిని ఘనంగా సన్మానిచ్చారు. కార్యక్రమంలో నరసరావుపేట పట్టణ ఒడియారాజుల సంఘ నాయకులు దేవల్ల వెంకటేశ్వరావు (ఎక్స్ ఎంపీడీవో), కుంచాల కోటేశ్వరావు, కుంచాల శ్రీనివాసరావు, చల్లా శ్రీనివాసరావు, తిరుమలకొండ గురవయ్య, అచ్చి శివ కోటి, బత్తుల శంకర్, దేవల్ల స్వామి, వేముల శివ, బత్తుల శివయ్య, బత్తుల మంగరాజు, ఒంటిపులి శ్రీనివాసరావు, చల్లా కొండ, ఓర్చు వెంకటేశ్వరావు, తన్నీరు శేఖర్, తురక నాగుల మీరా, బత్తుల వెంకటేష్, బత్తుల హరికృష్ణ, బత్తుల శివరాం, తన్నీరు శ్రీనివాసరావు, తన్నీరు కోటేశ్వరావు, పల్లపు కృష్ణమూర్తి, నంద్యాల ఆంజనేయులు, శివరాత్రి పుల్లారావు, మరియు గుల్లపల్లి సంఘ నాయకులు బత్తుల శ్రీను, అంకారావు, కోటి తదితరులు పాల్గొన్నారు.

# పలు కేసుల్లో 11మంది నిందితుల అరెస్టు

**విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన డిఎస్పీ కె. నాగేశ్వరరావు**







**నరసరావుపేట : మేజర్ న్యూస్ :** అక్రమంగా గంజాయిని విక్రయిస్తున్న ఎనిమిది మంది నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుండి ఏడు కేజీల గంజాయిని స్వాదినం చేసుకున్నామని నరసరావుపేట డిఎస్పీ కే. నాగేశ్వరరావు తెలిపారు. నరసరావుపేట ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐ ఎంవి చరణ్, ఎస్సై వంశీకృష్ణ, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై సమందర్ వలితో కలిసి డిఎస్పి నాగేశ్వరావు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పోలీసులకు అందిన సమాచారం ప్రకారం పట్టణంలోని ఎస్ఎస్ఎన్ కళాశాల పక్కన ఉన్న స్మశాన వాటికి వద్ద గంజాయి విక్రయిదారులను పట్టుకున్నా మన్నారు. వారి వద్ద నుంచి 8 ద్విచక్ర వాహనాలతో పాటు ఒక కారును స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. పట్టుకున్న గంజాయి విలువ పదమూడు లక్షల రూపాయల వరకు ఉంటుందని తెలిపారు. అలాగే దారి దోపిడీ కేసులో ఆదివారం ముగ్గురిని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. వీరు ఓ మహిళ నుంచి 9 సవర్ల బంగారాన్ని, నగదున దొంగతనం చేశారని చెప్పారు. ఆ మొత్తాన్ని కూడా రికవరీ చేసి వారికి అప్పగించామని తెలిపారు. ముగ్గురు నిందితులను కూడా అరెస్టు చేసి రిమాండ్ కు పంపుతున్నట్లు పేర్కొన్నారు. నరసరావుపేటలో గంజాయి విక్రయాలతోపాటు మరే ఇతర కల్తీలకు పాల్పడిన పోలీసులకు తెలియజేయాలని కోరారు. అందుకు స్థానిక ప్రజలు, మీడియా సహకరించాలన్నారు. ఈ రెండు కేసులలో ప్రతిభ కనబరిచిన వన్ టౌన్ సీఐ ఎంవి. చరణ్, ఎస్ఐ పి. వంశీకృష్ణ, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై షేక్. సమందర్ వలి, కానిస్టేబుల్ వీరాంజనేయులు, కోటేశ్వరరావు లను డిఎస్పి నాగేశ్వరావు అభినందించారు.

## నేత్ర వైద్య శిబిరం విజయవంతం



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** పట్టణంలోని రాజాగారి కోటలో డాక్టర్ కోడెల శివప్రసాదరావు హాస్పిటల్లో ఆదివారం డాక్టర్ కోడెల శివప్రసాదరావు మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు మరియు శంకర నేత్రాలయం ఆధ్వర్యంలో జరిగిన ఉచిత మెగా నేత్ర వైద్య శిబిరం విజయవంతమైంది. పట్టణ మరియు పరిసర ప్రాంతాలకు చెందిన రోగులు ఉచిత కంటి వైద్య శిబిరానికి హాజరై కంటిపరీక్షలు చేయించుకున్నారు. రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు అవసరమైన వారికి ఉచితంగా కళ్ళజోళ్లను అందజేశారు. తోలుత హాస్పిటల్లో ఏర్పాటు చేసిన స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాదరావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పంగులూరి ఆంజనేయులు చౌదరి, షేక్ సైదా, కొల్లి ఆంజనేయులు, మైనీడి శ్రీనివాసరావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు




**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :** పేదల ఆరోగ్య పరిరక్షణ కోసం ఇన్నర్‌వీల్ క్లబ్ పాటు పడుతోందని ఇన్నర్‌వీల్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట అధ్యక్షురాలు గట్టు సరోజిని అన్నారు. ఆదివారం పట్టణంలోని గాంధీపేటలో ఉన్న మంజూ నర్సింగ్‌హోమ్‌లో ఇన్నర్‌వీల్ క్లబ్ ఆద్వర్యంలో ఉచిత వైద్యశిబిరం, ఒక్కొక్కరికి రూ.1200 విలువగల వైద్య పరీక్షలు ఉచితంగా అందజేశారు. సన్ ఫార్మా లేబరెటరీ లిమిటెడ్ వారి సహకారంతో 80 మందికి సుగర్, హెచ్‌బీఏ1సి, థైరాయిడ్, పాదాల న్యూరోపతి పరీక్షలు నిర్వహించారు. అనంతరం ప్రముఖ సుగర్ వ్యాధి నిపుణలు డాక్టర్ మంజు వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో ఇన్నర్‌వీల్ క్లబ్ కార్యదర్శి నార్నే జయలక్ష్మి, పాస్ట్ ప్రెసిడెంట్స్ తియ్యగూర రమాదేవి, పోతినేని పద్మావతి పాల్గొన్నారు.

## శ్రీశైలం మల్లికార్జున స్వామి సేవలో మాచవరం ఆర్యవైశ్యులు



**మాచవరం, మేజర్ న్యూస్ :** శ్రీశైలం శ్రీ భ్రమరాంబా సమేత మల్లికార్జున స్వామి వారి సన్నిధిలో మాచవరం ఆర్యవైశ్యులు ఐదు రోజులు పాటు తమ సేవా కార్యక్రమాలను కొనసాగించారు ఈ సందర్భంగా దేవాలయంలోని వివిధ ప్రాంతాల్లో భక్తుల కు సేవలు అందించారు అలాగే స్వామివారి లడ్డు ప్రసాదాలను కూడా పంపిణీ చేశారు ఐదు రోజులు పాటు ఈ సేవలు చేయటం తమ మహా భాగ్యమని ఎంతో ఆనందంగా ఉందని వారు అన్నారు ఈ సేవా కార్యక్రమానికి మాచవరం నుండి సూరే నాగేశ్వరరావు సూ రే ఆదినారాయణ బూరెల ఏడుకొండలు ఊటుకూరి సత్యనారాయణ కొత్త శంకర్రావు తెల్లాకుల వెంకటరామయ్య ఆర్యవైశ్య మహిళలు సూరే పార్వతి బచ్చు సామ్రాజ్యం కొత్త శ్రీలక్ష్మి వల్లం బో ట్ల మల్లేశ్వరి కొత్త వరలక్ష్మి సరోజిని తదితరులు స్వామి వారి సేవా కార్యక్రమాలు నిర్వహించారు స్వామి వారి సేవలో పాల్గొన్న ఆర్యవైశ్యులను పలువురు అభినందిస్తున్నారు.

## హాజరభి భౌతికాయాన్ని సందర్శించిన గోపిరెడ్డి

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** రొంపిచర్ల గ్రామంలో పాత్రికేయ సోదరుడు హనీఫ్ మాతృమూర్తి హాజరభి భౌతిక కాయాన్ని ఆదివారం మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. హాజరభి కుమారుడు హనీఫ్ను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రొంపిచర్ల మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కురుగుంట్ల శ్రీనివాస్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పచ్చవ రవి, ఆంధ్రభూమి రమేష్, వై ఎస్ ఆర్ సి పి నాయకులు పోనుగోటి వెంకటరావు, పడాల చక్రారెడ్డి, పడాల హనిమిరెడ్డిలు పాల్గొన్నారు.

## నేడు ఈశ్వర్ కళాశాలలో డ్రోన్ వర్క్‌షాప్

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** పల్నాడు ప్రాంతంలోనే మొదటిసారిగా స్థానిక ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ఇండియా డ్రోన్ అకాడమీ వారిచే డ్రోన్ వర్క్‌షాప్ నిర్వహిస్తున్నామని ప్రిన్సిపాల్ డాక్టర్ జి. నాగమల్లేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సాంకేతిక రంగంలో డ్రోన్ల ద్వారా ఎన్నో ఉపయోగాలు ఉన్నాయన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సాంకెతిక రంగంలోనే కాకుండా ప్రస్తుతం వ్యవసాయరంగలో కూడా ఈ డ్డ్రోన్లను ఉపయోగిస్తున్నారని తెలియజేసారు. అనంతరం కళాశాల చైర్మన్ షేక్ మీరావలి మాట్లాడుతూ కళాశాలలో ఈ వర్క్‌షాప్ పల్నాడు ప్రాంతంలోనే మొదటి సారి తమ కళాశాల జరపడం గర్వంగా ఉందన్నారు. కళాశాల సెక్రెటరీ మరియు కరస్పాండంట్ షేక్ కరీం మొహిద్దీన్ మరియు కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ షేక్ మస్తాన్ షరీఫ్ లు మాట్లాడుతూ ప్రస్తుత సాంకేతిక రంగంలో డ్రోన్‌ల ద్వారా చాలా ఉపయోగాలు ఉన్నాయన్నారు. ప్రస్తుతం రహదారులు, వ్యవసాయం, నిర్మాణాభివృద్ధి, విపతులలో డ్రోన్లు చాలా ఉపయోగడుతున్నాయని తెలియజేసారు. కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ షేక్.నజీమ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని పల్నాడు జిల్లా లోని విద్యార్థులు ఉపయోగించు కోవాలని కోరారు.

## దామోదరం సంజీవయ్య భవన్‌గా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం : కాసరగడ్డ నాగార్జున




**వినుకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి దామోదరం సంజీవయ్య భవన్‌గా నామకరణం చేసినట్లు పీసీసీ అధికార ప్రతినిధి కాసరగడ్డ నాగార్జున తెలిపారు. విలువల గల రాజకీయ నాయకుడిగా, దేశంలో తొలి దళిత ముఖ్యమంత్రిగా, కేంద్రమంత్రిగా, ఏఐసీసీ అధ్యక్షుడిగా దామోదరం సంజీవయ్య అందించిన సేవలకు గుర్తింపుగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి ఆయన పేరు పెట్టినట్లు నాగార్జున వెల్లడించారు. నీతి, నిజాయతీ, విలువలతో కూడిన మహొన్నత వ్యక్తి సంజీవయ్య అని, నాగార్జున తెలిపారు. ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన సంజీవయ్య సేవలను ప్రతిఒక్కరూ గుర్తించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దామోదరం సంజీవయ్య ఆశయ సాధనకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తోందన్నారు.

## ఘనంగా శంకర సత్సంగం



**వినుకొండ మేజర్ న్యూస్ :** పట్టణంలోని సన్నిధి వారి వీధిలో ఉన్న శ్రీ సన్నిధి వెంకట ఆంజనేయులు నాసరమ్మ గార్ల ధ్యాన మందిరంలో ఆదివారం శ్రీ శంకర సత్సంగం పునరుద్ధరణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ప్రకాశం జిల్లా సిద్దేశ్వరం సమీపంలోని పునుగోడు గ్రామ వాస్తవ్యులు శ్రీశ్రీశ్రీ శుద్ధ చైతన్యానంద స్వామీజీ వినుకొండ పట్టణంలోని ధ్యాన మందిరమునకు విచ్చేసిన అనంతరం స్వామివారికి శిష్య బృందం గురుపూజ చేశారు. అనంతరం స్వామి వారు ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. కార్యక్రమంలో శంకర్ సత్సంగం నిర్వాహకురాలు తెలగంశెట్టి పావని దేవి మాట్లాడుతూ గత 33 సంవత్సరాలుగా మేము ఇక్కడ సత్సంగం నిర్వహిస్తున్నామని, ఇటీవల ఈ ధ్యానమందిరం ఆధునీకరణ చేశామని, స్వామివారిని ఆహ్వానించి మా సత్సంగంను స్వామివారిచే ప్రారంభించి, కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో శంకర సత్సంగం సభ్యులు స్వామీజీ వారి శిష్య బృందం అన్ని సత్సంగాల భక్తులు పాల్గొనీ, స్వామీజీ ఆధ్యాత్మిక ప్రసంగం అనంతరం భక్తులకు స్వామివారి అనుగ్రహ ప్రసాదం అందచేశారు.

## భూ రీసర్వే సమస్యల పరిష్కారానికే గ్రామసభలు




**మాచవరం, మేజర్ న్యూస్ :** భూ రీ సర్వే సమస్యలను గ్రామసభ ద్వారా పరిష్కరించుకోవచ్చు అని మండల తాసిల్దార్ క్షమారాణి అన్నారు. శనివారం మాచవరం మండలం లోని శ్రీరుక్మినిపురం గ్రామం రెవెన్యూ గ్రామసభ నిర్వహించారు రైతులు భూ సర్వే పై ఎటువంటి సందేహాలు ఉన్న ఈ గ్రామసభల ద్వారా తమ సమస్యలను పరిష్కరించు కోవచ్చు అన్నారు అలాగే ప్రజలు రెవిన్యూ గ్రామ సభల్లో అర్జీలు అందజేస్తే వెంటనే పరిష్కారం చూపుతామని తాసిల్దార్ క్షమారాణి అన్నారు. భూ రీ సర్వే సమస్యలు18 అర్జీలు వచ్చాయని ఆమె అన్నారు. వచ్చిన అర్జీలు పరిశీలించి సమస్యలను వెంటనే పరిష్కరించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ కే రామారావు, ఆర్ఐ కోటేశ్వరరావు ,సర్వే సాల్మన్ రాజ్ ,విఆర్ఓ లోకేష్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# పల్లెల అభివృద్ధికి కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వం





**నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు**

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పల్లెల అభివృద్ధికి విశేషముగా కృషి చేస్తుందని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. నరసరావుపేట మండలం యల్లమంద, కొండాకావూరు, పమిడిమర్రు గ్రామలలో ఆదివారం పల్లె పండుగ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మంజూరైన అభివృద్ధి పనులు ప్రారంభించేందుకు కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అభివృద్ధితో పాటు సంక్షేమాన్ని కూడా అందిస్తుందాన్నారు. రానున్న రోజులలో పల్లెల రూపురేఖలు మారానున్నాయని చెప్పరు. పల్లె పండుగ పేరిట ప్రతి గ్రామానికి ప్రభుత్వ అభివృద్ధి ఫలాలు అందించే కార్యక్రమానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ప్రతి గ్రామానికి సీసీ రోడ్లు., మెరుగైన పారిశుధ్య నిర్వహణకై డ్రైన్లు లాంటి మౌలిక సదుపాయాలను కల్పించే కార్యక్రమమే పల్లెపండుగ అని తెలియజేశారు. సంక్షేమంతో పాటు అభివృద్ధి అందించగల సామర్థ్యం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకె దక్కుతుందని కొనియాడారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కడియల రమేష్, బండారుపల్లి విశ్వేశ్వరరావు, రంగిశెట్టి రామకృష్ణ, వసంత యలమంద, గంగుల పెద్దిరెడ్డి , యర్రమాసు ప్రసాద్, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్ఎన్ఎల్ పెన్షన్ ఉద్యోగుల సమావేశం




**వినుకొండ మేజన్ న్యూస్ :** పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ సబ్ డివిజనల్ పరిధిలోని ఫెన్షనర్స్ అసోసియేషన్ వినుకొండ రిటైర్డ్ ఎంప్లాయిస్ వాళ్ళ కోసం సమావేశం ఏర్పాటు చేశారు. నరసరావుపేట రోడ్డు నందు గల బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ ఆవరణలో బిఎస్ఎన్ఎల్ విశ్రాంత ఉద్యోగుల సమావేశం జరిగగా, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సర్కిల్ ప్రెసిడెంట్ కె ఎస్ కోటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ, పే కమిషన్ విషయంలో జరుగుతున్న జాప్యానికి గల కారణాలు ,భవిష్యత్ పెన్షన్ సవరణ కేంద్ర వేతన సంఘ సిఫార్సులను మనకు వర్తింపజేయాల్సిన అవశ్యకతను గూర్చి సభ్యులకి విన్నవించారు. కార్యక్రమంలో పాల్గొన్న మరో విశిష్ట అతిధి గుంటూరు జిల్లా సెక్రెటరీ వై బాబురావు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షన్ కల్పించేందుకు గల ప్రధాన లక్ష్యాలు దానిపై వివరించారు. వినుకొండ బ్రాంచ్ సెక్రటరీ సిహెచ్ ఏడుకొండలు మాట్లాడుతూ ఇప్పటివరకు బ్రాంచ్ జిల్లాకు పరిమితమైన దానిని వినుకొండలో బ్రాంచ్లు ఏర్పాటు చేసుకున్నందుకు ఏడుకొండలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నరసరావుపేట బ్రాంచ్ సెక్రటరీ నాగ శంకర్ నరసరావుపేట అధ్యక్షులు ఏ వెంకటేశ్వర్లు రిటైర్డ్ ఏజీఎం రామిరెడ్డి నరసరావుపేట వర్కింగ్ ప్రెసిడెంట్ రహిమాన్, బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## వినతి పత్రాల అందజేత కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



**వినుకొండ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ని వివిధ జిల్లా కలెక్టర్లకు, డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా సమన్వయకర్తలకు వినతి పత్రాల అందజేత కార్యక్రమం జయప్రదం చేయాలని మాచర్ల బుజ్జి కోరారు. డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో పనిచేస్తున్న వైద్య మిత్రుల సమస్యల గురించి సోమవారం జరిగే వివిధ జిల్లాల గ్రీవెన్స్ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య మిత్ర కాంట్రాక్టు , అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల యూనియన్ సంఘం , దాని అనుబంధ సంఘాల ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ టీం లీడర్స్ జిల్లా మేనేజర్లు ఆఫీస్ అసోసియేట్ సంఘాలు అందరూ రాష్ట్రంలోని ప్రతి జిల్లా కలెక్టర్లకు మరియు జిల్లా సమన్వయకర్తలకు డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఇవ్వాలని రాష్ట్ర అధ్యక్షులు మాచర్ల బుజ్జి వినుకొండ సిఐటి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో పిలుపునివ్వడం జరిగినది. రాష్ట్రంలో 2000 మంది వైద్య మిత్రాలు మరియు జిల్లా మేనేజర్లు టీం లీడర్ 17 సంవత్సరాల నుండి పనిచేస్తున్నారని వారికి ఉద్యోగ భద్రత క్యాడర్ లేదని అతి తక్కువ వేతనంతో చేస్తున్నామని ఈనెల 23వ తారీకు జరగబోవు క్యాబినెట్ మీటింగ్లో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో పనిచేస్తున్న వైద్య మిత్రులకు సమాన పనికి సమాన వేతనం కేడర్ మరియు ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వం వెంటనే స్పందించి ముఖ్యమంత్రి మరియు వైద్యారోగ్య శాఖ మంత్రి మా సమస్యలను పరిగణలు తీసుకొని పరిష్కరించాలని లేనిపక్షంలో ఈ నెల 29వ తారీఖున రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వైద్యమిత్రాలు నిరవధిక సమ్మెకు దిగుతామని రాష్ట్ర అధ్యక్షులు మాచర్ల బుజ్జి తెలియజేశారు . కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కే హనుమంత్ రెడ్డి సిఐటియు టౌన్ మహిళ నాయకులు ఎం తిరుమల లక్ష్మి మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు ఎస్.కె రంజాన్ కి సిఐటి నాయకులు వెంకటేశ్వర్లు నవీన్ కుమార్ రైతు సంఘం మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## ఐదేళ్లలో రాజధాని లేకుండా చేసిన ఘనత వైసిపికే దక్కింది

**జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి**



**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :** వైసీపీ పాలనలో ఐదేళ్ల పాటు రాష్ట్రానికి రాజధాని లేకుండా చేస్తే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు నెలలకే రాజధాని పునర్నిర్మాణ పనులు చేపట్టిందని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ ప్రజా రాజధానికి ఐదేళ్ల గ్రహణం వీడిందని, అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దాలన్న బలమైన సంకల్పంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని వెల్లడించారు.

విధ్వంసపాలనకు వైసీపీ పాలన చిరునామా..

రాష్ట్రానికి రాజధాని లేకుండా ఐదేళ్లు విధ్వంసకర పాలన చేసిన వైసీపీ కే దక్కుందని బాలాజి తెలిపారు. గతంలో రాజధాని ప్రాంతంలో 80 శాతం నిర్మాణాలు పూర్తయిన భవనాలను శిథిలావస్థకు తీసుకువచ్చి విధ్వంసకర పాలనకు వైసీపీ పాలన చిరునామాగా మారిందని మండిపడ్డారు. రాష్ట్రంలో అధికార వికేంద్రీకరణ పేరుతో అన్ని ప్రాంతాలలో ప్రగతి విధ్వంసం చేశారని వివరించారు. అమరావతి పరిరక్షణకు రైతులు, ఇక్కడి ప్రజలు చేసిన పోరాటం చరిత్రలో నిలిచిపోతుందని వెల్లడించారు. రాజధానికి జీవం పోయడానికి, ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం చొరవతో రూ.15 వేల కోట్ల సాయం అందించేందుకు ప్రపంచబ్యాంకు, ఏడీబీ ముందుకొచ్చాయన్నానని తెలిపారు. త్వరలోనే ప్రపంచ ప్రఖ్యాతి నగరంగా అమరావతి రూపుదిద్దుకోబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఐదేళ్లలో చేయలేనివి కూటమి ప్రభుత్వంలో వారంలోనే చేసి చూపాం





**ఎంపీలావు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి**
**యడ్లపాడు, నాదెండ్ల మండలాల్లో పల్లె పండుగ**

**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :** అయిదేళ్ల అధికారం, లక్షల కోట్లు అప్పులు తెచ్చిన జగన్ అయిదేళ్లలో చేయలేని అభివృద్ధిని కూటమి వారం అంటే వారం రోజుల్లోనే చేసి చూపించిందన్నారు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, మాజీమంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. 30వేల సమస్యల్ని 4,500కోట్లతో సంక్రాంతి లోపు పరిష్కరిస్తామన్న సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రగతి సంకల్పానికి ఈ వారోత్సవాలతో నాంది పలికామన్నారు. పల్లె పండుగ- పంచాయతీ వారోత్సవాల్లో చివరి రోజు కార్యక్రమాల్లో భాగంగా యడ్లపాడు మండలం లింగారావుపాలెం, నాదెండ్ల మండలం సంకురాత్రిపాడు, గిరిజవోలులో పలు అభివృద్ధి పనులకు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆదివారం శంకుస్థాపన చేశారు. లింగారావుపాలెంలో రూ.20 లక్షలతో సీసీ రహదారులు, డ్రైన్ల నిర్మాణ పనులకు భూమిపూజ చేసి శిలాఫలకాలు ఆవిష్కరించారు. సంకురాత్రిపాడు, గిరిజవోలులో రూ.23 లక్షల వ్యయంతో సీసీ రహదారులు, కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేసి శిలాఫలకాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి ఈ నెల 14వ తేదీన ప్రారంభమైన పల్లెపండుగ ప్రగతికాంతులు తెచ్చిందన్నారు. ప్రభుత్వ లక్ష్యం, నిధులు, ఉపాధిహామీ సాయంతో భారీగా అభివృద్ధి కార్యక్రమాలు చేసుకోగలిగామన్నారు. ఊరికో సచివాలయం కట్టి దానికి పార్టీ రంగులేసుకుని మురిసి పోవడం తప్ప వైకాపా అయిదేళ్ల పాలనలో పల్లెల నుంచి పట్టణాల వరకు ఒక్కరోడ్డుపై కనీసం తట్టెడు మట్టి వేయలేదన్నారు. అలా ఏళ్లుగా పేరుకుని పోయిన సమస్యలకు పల్లె పండుగ వారోత్సవాలతో ఇప్పుడు పరిష్కారం చూపించే అవకాశం రావడం సంతోషంగా ఉందన్నారు. ఇప్పుడు మొదలైన ఈ అభివృద్ధి యజ్ఞం అయిదేళ్లు నిరంతరాయంగా కొనసాగుతుందన్నారు. పల్లెల్లో పూర్తిస్థాయిలో వసతులు కల్పించి ప్రజల కష్టాలు తీర్చాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. గ్రామాల్లో పూర్తి స్థాయి వసతులు కల్పించినప్పుడే అభివృద్ధి ఫలాలు అందుతాయన్నారు. అందుకనుగుణంగా ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో చేపట్టిన అభివృద్ధి పనులను సంక్రాంతి నాటికి పూర్తి చేస్తామన్నారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు.

# ముఖ్యమంత్రి ఉచిత బస్సు పథకం అమలు ఎప్పుడు : కాంగ్రెస్



**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :** ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా రాష్ట్రంలోని ఎన్డీఏ కూటమి ప్రకటించిన సూపర్ సిక్స్ లో ఒకటైన మహిళల ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని ఎప్పుడు ప్రారంభిస్తారో చెప్పాలని పల్నాడు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట విజయలక్ష్మి రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి షేక్ కరిమున్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఆదివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని మీరు ఇచ్చిన హామీ నమ్మి మహిళలంతా గంపగుత్తగా ఓట్లేసి అత్యధికమైన మెజారిటీతో గెలిపించారని ఇప్పుడు చేసిన వాగ్దానాన్ని అమలు చేయడంలో ఎందుకు తాత్సారం చేస్తున్నారో చెప్పాలని ముఖ్యమంత్రిని నిలదీశారు. కర్ణాటక తెలంగాణలలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు విజయ వంతంగా మహిళల ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని అమలు చేస్తుంటే మన రాష్ట్రంలో ఎందుకు జాప్యం చేస్తున్నారని ప్రశ్నించారు. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి ఆదేశం మేరకు చిలకలూరిపేట బస్టాండ్ వద్ద మహిళలు ముఖ్యమంత్రి గారు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని ఎప్పుడు ప్రారంభిస్తారు? ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని వెంటనే ప్రారంభించాలి. ఎన్నికల సమయంలో మీరు చేసిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలి అని మహిళలతో కలిసి నినాదాలు చేశారు. బస్టాండ్ ప్రాంగణంలో ఉన్న మహిళలను కలిసి ఉచిత బస్సు ప్రయాణ పథకం గురించి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న తాత్సారం గురించి వివరించారు. అనంతరం చిలకలూరిపేట నుండి ఎడ్లపాడు వరకు బస్సులో ప్రయాణిస్తూ మహిళలకు ఈ పథకం గురించి ఈ పథకం అమలులో జరుగుతున్న జాప్యం గురించి మహిళా నాయకులు వివరించారు ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట విజయలక్ష్మి రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి షేక్ కరిమూన్, గర్నెపూడి రోజీ, తాళ్లూరి రూత్, టి. కుమారి, రాయపాటి పెద్దమ్మాయి, పి. సుభాషిణి యస్. పోలేరమ్మ పి. బుజ్జి పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలనాడు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గర్నెపూడి అలెగ్జాండర్ సుధాకర్, చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎం రాధాకృష్ణ పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ప్రత్తిపాటికి చెడ్డ పేరు తీసుకురావొద్దు



**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :** చిలకలూరిపేట నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయంలో ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి, నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజా రమేష్ ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తోట రాజా రమేష్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో అన్యాయాలు అక్రమాలు అవినీతిపై విసుగు చెందిన రాష్ట్ర ప్రజలు ఎన్డీఏ కూటమికి తిరుగులేని విజయాన్ని అందించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి ప్రజలకు సుపరిపాలన, అవినీతి లేని అభివృద్ధి చేస్తామని ప్రజలకు ఎన్నికలలో హామీ ఇవ్వడం జరిగినది. అయితే చిలకలూరిపేట నియోజకవర్గంలో గత కొంతకాలంగా పేదలకు పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని వారికి సక్రమంగా సరఫరా చేయకుండా కొంతమంది అక్రమార్కులు అడ్డదారుల్లో బియ్యాన్ని బ్లాక్ మార్కెట్‌కు తరలించటం పట్ల రాజా రమేష్ తీవ్రస్థాయిలో అగ్రహం వ్యక్తం చేశారు. ఏ రేషన్ షాపులోలైనా ప్రజలకు బియ్యం ఇవ్వకుండా అక్రమంగా అమ్ముకుంటుంటే జనసేన పార్టీకి తెలియజేస్తే ప్రజలకు న్యాయం చేస్తామని వారన్నారు. ఈ సమస్యలే కాకుండా చిలకలూరిపేట నియోజకవర్గంలో ఉన్నటువంటి గ్రామాలలో పంచాయితీ నిధులు దుర్వినియోగం జరిగిన, మట్టి, ఇసుక, మైనింగ్ వంటి విషయాలలో అక్రమాలు జరిగిన చూస్తూ ఊరుకోమని వాటిని అడ్డుకుంటామని ఆయన అన్నారు. చిలకలూరిపేట నియోజకవర్గ శాసనసభ్యులు ప్రతిపాటి పుల్లారావు కు ఎటువంటి చెడ్డ పేరు వచ్చేటువంటి పనులు అక్రమాలు ఎవరు చేసినా సహించబోమని ఆయన కరాకండిగా తేచి చెప్పారు. నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఏ సమస్యనైనా జనసేన పార్టీ ముందుండి న్యాయం చేస్తుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో ,నియోజకవర్గంలో ఎన్డీఏ కూటమి లక్ష్యాలకు విరుద్ధంగా అవినీతి అక్రమాలకు పాల్పడితే తప్పకుండా ప్రశ్నించి పోరాటం చేస్తామని తోట రాజా రమేష్ అన్నారు. ఈ సమావేశంలో ముడి గుంటూరు జిల్లా జాయింట్ సెక్రెటరీ షేక్ సుభాని, చిలకలూరిపేట పట్టణ అధ్యక్షులు షేక్ మునీర్ హసన్, చిలకలూరిపేట మండల అధ్యక్షులు పఠాన్ ఖాదర్బాషా, పట్టణ ఉపాధ్యక్షులు ఆముదాల లీలా కిషోర్, కూరపాటి శివశంకర్, జనసేన నాయకులు లక్కాకుల సూర్య, కోట సాంబ, రాజేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మునమాక సర్పంచ్ జాన్ సైదా ఆకస్మిక మృతి

**నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ శ్రీనివాసరెడ్డి**



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** రొంపిచర్ల మండలం మునమాక గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ సయ్యద్ జాన్ సైదా అనారోగ్యంతో బాధ పడుతూ శనివారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి భౌతికాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. సర్పంచ్ సయ్యద్ జాన్ సైదా కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. జాన్ సైదా కుటుంబానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోసం జాన్ సైదా చేసిన సేవలను కొనియాడారు. ఆయన వెంట రొంపిచర్ల మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కురుగుంట్ల శ్రీనివాస్ రెడ్డి, రొంపిచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ పచ్చవ రవి, పొనుగోటి వెంకటరావు, పడాల హానిమిరెడ్డి మరియు మండల వైయస్సార్ పార్టీ నాయకులు వున్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**బొల్లాపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని మేళ్లవాగు గ్రామ పరిధిలో గల శ్రీ చక్ర సిమెంట్ ఫ్యాక్టరీ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు బొలోరా వాహనం, షిఫ్ట డిజైర్ ఆటో ఒకే టైంలో ఢీకొనడంతో ప్రమాదం సంభవించిందనీ ప్రమాదంలో కారంపూడికి చెందిన కారు డ్రైవర్ శివ మృతి చెందగా పదిమందికి గాయాలయ్యాయి వారిలో ఇద్దరు పరిస్థితి విషమంగా ఉండడంతో వారిని నరసరావుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు తెలిపారు. పూర్తి వివరాలు తెలియలిసి ఉంది.

## సుగుణమ్మకు నివాళులర్పించిన గోపిరెడ్డి



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఐదవ వార్డులో మృతిచెందిన దామరపు సుగుణ మృతదేహాన్ని ఆదివారం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సందర్శించి పూల మాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఐదవ వార్డు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల ఎజ్రా, కుక్కల పౌలు తదితరులు వున్నారు.

## నేటి నుండి పోలీస్ అమరవీరుల వారోత్సవాలు : ఎస్సై సతీష్




**మాచవరం, మేజర్ న్యూస్ :** ఈనెల 21వ తేదీ నుండి మాచవరం మండలంలో పోలీస్ అమరవీరుల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు మాచవరం ఎస్ఐ సతీష్ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై సతీష్ మాట్లాడుతూ వారం రోజులు పాటు వివిధ రకాల కార్యక్రమాలతో కొనసాగుతుందన్నారు పోలీస్ విధులు నిర్వహిస్తూ అమరులైన పోలీస్ జవాన్లకు నివాళులర్పించడం చేసిన త్యాగాల పట్ల ప్రజలకు తెలియజేయడం విద్యార్థులతో గ్రామాల్లో ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రాణాల సైతం లెక్కచేయకుండా అమరులైన పోలీసు కుటుంబాలకు ఈ సందర్భంగా ఎస్సై సతీష్ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## పల్లెల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి

**-నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు**

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పల్లెల అభివృద్ధికి విశేషముగా కృషి చేస్తుందని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. మండ లంలోని యల్లమంద, కొండకావూరు, పమిడిమర్రు గ్రామలలో ఆదివారం"పల్లె పండుగ" కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే డా"చదలవాడ అరవింద బాబు హాజరై నరసరావుపేట మండలం లో మంజూరైనా అభివృద్ధి పనులను కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. ఈ కార్యక్ర మంలో కడియలరమేష్, బండారుపల్లి వి శ్వేశ్వరరావు, రంగిశెట్టిరామకృష్ణ, వసంతయలమంద, గంగులపెద్దిరెడ్డి, యర్రమాసు ప్రసాద్, టీడీపీ, కూటమి నేతలు కార్యకర్తలు మహిళలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో మౌలిక వసతులు కల్పిస్తాం



**తెనాలి రూరల్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా, ఆదివారం,రాష్ట్ర ఆహారం, పౌరసరఫరాల మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మండలంలోని సంగం జాగర్లమూడి గ్రామంలో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్ల శంకుస్థాపన మరియు నూతనంగా నిర్మించిన బస్ షెల్టర్ ను ప్రారంభించ్చారు. ఈ కార్యక్రమం లో జనసేన, కార్యకర్తలు, కూటమి నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గ్యాంగ్ రేప్ ను ఖండించిన ఖాసీం సైదా..



**పల్నాడు జిల్లా ప్రతినిధి :** కడప జిల్లా బద్వేలు శివారులో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న దస్తగిరమ్మ అనే దూదేకుల యువతి గ్యాంగ్ రేప్ కు గురై పెట్రోల్ తో నిప్పంటించిన సంఘటనను దూదేకుల ఖాసీం సైదా ఖండించారు,బద్వేల్ శివారులో దూదేకుల యువతిపై ఐదుగురు దుండగులు దారుణంగా గ్యాంగ్ రేప్ చేయడం కాకుండా, పెట్రోల్ పోసి నిప్పంటించి అత్య చేసిన ఘటన చాలా ఘోరమైన సంఘటనని, నిందితులను వెంటనే అరెస్టు చేసి చట్టప్రకారం శిక్షించాలని డిమాండ్ చేశారు, ప్రభుత్వం ఆ కుటుంబానికి అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర యూత్ వర్కింగ్ సెక్రటరీ దూదేకుల సలీం,దూదేకుల ఖాసీం, దూదేకుల శ్రీను, సయ్యద్ ఖాసీం, దూదేకుల సైదా, దూదేకుల నభి తదితరులు పాల్గొన్నారు.

## విరసం సీనియర్ నాయకులు సిఎస్ ఆర్ ప్రసాద్




**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** సనాతన ధర్మ పరిరక్షణ%శీ%టే కుల వ్యవస్థను పరిరక్షించడమేనని విరసం సీనియర్ నాయకులు సిఎస్ ఆర్ ప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం బ్రాడీపేట లోని యుటిఎఫ్ హాలులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాషువా పూలే పెరియార్ నటరేచర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సనాతన ధర్మం – రాజ్యాంగం అంశం పై సభ జరిగింది. ఈ సభకు కవి, జర్నలిస్ట్ బి.విల్సన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిఎస్ ఆర్ ప్రసాద్ మాట్లాడుతూ సనాతన వాదమంటే కూలిపోతున్న కుల వ్యవస్థను తిరిగి నిలబెట్టడమేనని స్పష్టం చేశారు. సనాతన ధర్మం ప్రకారం స్త్రీని అత్యంత తక్కువ స్థాయిలో ఉంచడమేనని తెలిపారు. నేడు సమాజంలో అన్ని రంగాల్లో స్త్రీలు దూసుకు పోతున్నారని తెలిపారు. ముస్లింల పై విద్వేష పూరిత ప్రచారం చేసి వారిని రెండో శ్రేణి పౌరులుగా చూడటానికేనన్నారు. ఇది పూర్తిగా రాజ్యాంగ వ్యతిరేకమన్నారు. మతాలు మనుషుల్ని సంస్కరించాలే తప్ప ఒక మతం పై మరో మతం దాడులు చేయడం కాదని హితవు చెప్పారు. సనాతన ధర్మాన్ని ఇప్పుడు రాజకీయాలకు వాడుకుంటున్నారని విమర్శించారు. సమాజంలో ఆధునిక భావాలను అభివృద్ధి చేసేవారిని అణచి వేసేందుకేనని అయితే ఇది సాధ్యం కాదన్నారు. మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో సనాతన ధర్మం పనికి రాదన్నారు. కులం అడ్డుగోడలను ధ్వంసం చేసి నూతన సమాజాన్ని నిర్మించాలని కోరారు. విద్యార్హతలను బట్టి వృత్తులు ఉండాలే తప్ప వంశ పారంపర్యంగా ఉండకూడదని స్పష్టం చేశారు. అయితే సనాతన ధర్మం పై చర్చ విస్తృతంగా చర్చ జరగాలన్నారు. సనాతన ధర్మం పై చర్చ తాత్వికంగా చర్చ జరగాలని కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన్ పొలిటికల్ సెంటర్ నాయకులు సాధు మాల్యాద్రి, సీనియర్ న్యాయవాది వై. కె., విసికె పార్టీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు కె.జయసుధ, సామాజిక కార్యకర్త కనకవల్లి వినయ్, కవి, నాటక ప్రయోక్త దేవరపల్లి ప్రభుదాస్, మాల మహానాడు నాయకులు బత్తుల అనిల్ బాబు, రాజ్యాంగ పరిరక్షణ వేదిక నాయకులు ఈరి రాజశేఖర్, మేడద బాబురావు, బి.కె.రావు, బండారు దేవరాజు తదితరులు పాల్గొన్నారు.



# అభిమన్యులు కాదు అర్జునులు

**1959న లడఖ్ సరిహద్దులో కాపలాగా ఉన్న పది మంది సీఆర్‌పీఎఫ్ జవాన్లు చైనా సైన్యంతో విరోచితంగా పోరాడి ప్రాణాలర్పించారు. అమరులైన సైనికులతోపాటు విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసుల త్యాగాలను అక్టోబర్ 21న స్మరించుకుని, నివాళులర్పిస్తారు. శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు అనునిత్యం పోరాడుతున్నారు. ప్రజలందరూ ప్రశాంతంగా ఉంటు న్నారంటే పోలీసులే కారణం. తీవ్రవాదం, అసాంఘిక శక్తుల నుంచి ప్రజలను కాపాడేందుకు కొంత మంది పోలీసులు ప్రాణాలను త్యాగం చేశారు. అమరులను స్మరించుకునేందుకు ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం**

## నేడు పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా నేటి దినపత్రిక సూర్య ప్రత్యేక కథనం

**ఎన్నో కష్టనష్టాలు అధిగమించి పోలీసు ఉద్యోగం చేయడం ఓ యజ్ఞం. శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు ప్రాణాలను పనంగా పెట్టి విధుల్లో నిమగ్నమవుతారు. భార్యాబిడ్డలకు దూరంగా ఉండి విధి నిర్వహణకే పూర్తికాలాన్ని వెచ్చిస్తారు**

ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసు మేల్కొని, శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం కాపలా కాస్తుంటారు. ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండగ – పబ్బాల్ని కూడా త్యజించి, ప్రజల కోసం జీవించి, మరణించే పోలీసులకి, అందునా ప్రాణాలని పణంగా పెట్టి ప్రజల కోసం పోలీసు చేసిన త్యాగానికి సానుభూతి, గౌరవం చూపించడం మనందరి బాధ్యత. పోలీసులుగా బాధ్యత నిర్వర్తించడానికి ముందుకు రాబోతున్న వారికి విధి నిర్వహణలో నూతనోత్తేజాన్ని, స్ఫూర్తిని నింపడమే పోలీసు అమర వీరుల సంస్మరణ దినం జరుపుకోవడంలోని ప్రధాన ఉద్దేశం.

### అమరవీరుల సంస్కరణ అనగా

అక్టోబర్ 21, అంటే పోలీసు అమరవీరుల దినం. 1959 చైనా దురాక్రమణను భారత సైన్యం సమర్థంగా తిప్పిగొట్టిన రోజు ఇది. ఈ సమరంలో ఎంతోమంది సైనికులు అమరులయ్యారు. ఆ రోజును పురస్కరించుకుంటూ, విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ యోధుల త్యాగాలను స్మరించుకుందాం. దేశ సరిహద్దుల్లో సైనికులు అమరులైన రోజు ఇది. 1959 అక్టోబర్ 21న లడఖ్ సరిహద్దులో కాపలాగా ఉన్న పదిమంది సిఆర్‌పిఎఫ్ జవాన్లు చైనా సైన్యంతో వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించారు. వారి స్మృతి చిహ్నంగా జరుపుకుంటున్నాం .. పోలీసు విధి నిర్వహణ చాలా శ్రమతో కూడుకున్నది. ఇతర ఉద్యోగుల్లా కొన్ని గంటలకు మాత్రమే పరిమితమయింది కాదు. ఇరవై నాలుగు గంటల ఉద్యోగం ఒక్క పోలీసు ఉద్యోగమే. పోలీసులు లేని సమాజాన్ని ఊహించుకోలేం. ప్రతి ఒక్కరు ఏ ఆపదకైనా ఆశ్రయించేది పోలీసులనే. ప్రభుత్వం అంటే ముందుగా గుర్తుకు వచ్చేది పోలీసే. అన్ని పరిస్థితుల్లో అన్ని వేళల్లో పోలీసులే ముందుంటారు. సంపన్నుడు మొదలు సామాన్యుడి వరకు ప్రతి ఒక్కరూ ప్రతి అవసరానికీ సాయం కోరేది పోలీసులనే. దండెత్తి వచ్చే శత్రువుల నుంచి దేశాన్ని కాపాడే వారు సైనిక జవానులైతే, అంతర్గత శత్రువుల నుంచి ప్రజలను కాపాడి, భద్రతకు భరోసా ఇచ్చేది, సామాజిక ఆస్తులను సంరక్షించేది పోలీసులు. శాంతిభద్రతలను అదుపులో పెట్టడం, నేరగాళ్ళను నియంత్రించడం పోలీసు కర్తవ్యం. అంతర్గత భద్రతను కాపాడే పనిలో పోలీసులు ప్రాణాలు సైతం అర్పిస్తున్నారు.

## వైవిధ్య ఉత్పత్తులలో ప్రపంచ అగ్రగామి టాటా

### ఆర్థిక నిపుణులు చెరుకూరి కుటుంబరావు వెల్లడి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** ప్రపంచవ్యాప్తంగా 100 దేశాలలో వైవిధ్యం గల వస్తు ఉత్పత్తి చేస్తూ 420 బిలియన్ డాలర్ల వార్షిక ఆదాయంతో ప్రపంచ గుర్తింపు పొందిన వ్యాపార దిగ్గజంగా టాటా గ్రూప్ రూపొందటం అభినందనీయమని ప్రముఖ ఆర్థిక నిపుణులు, ప్రణాళిక సంఘ పూర్వ ఉపాధ్యక్షులు చెరుకూరి కుటుంబరావు పేర్కొన్నారు. ఈనెల 20వ తేదీ ఆదివారం గుంటూరులోని జనచైతన్య వేదిక హాలులో భారత్ ప్రగతిలో టాటాల పాత్ర అనే అంశంపై జరిగిన చర్చా గోష్టికి ముఖ్యఅతిథిగా హాజరై చెరుకూరి కుటుంబరావు ప్రసంగించారు. భారతదేశంలో 1868లో ప్రారంభించిన టాటా గ్రూప్ దేశానికి ఆర్థిక పునాదులు వేశారని, సంక్షేమం, ధాతృత్వాన్ని చాటి చెప్పారన్నారు. సంపదను సృష్టిస్తూ వాటి ఫలితాలను సామాన్యులకు అందించే ధ్యేయంగా టాటా సంస్థలు పని చేస్తున్నాయన్నారు. 1912 లోనే 8 గంటల పని విధానాన్ని, 1915లో ఉచిత వైద్య సహాయాన్ని, 1917లో కార్మిక సంక్షేమ విభాగాన్ని, కార్మికుల పిల్లలకు విద్యను అందించడం, 1920లో జీతంతో కూడిన సెలవులు ఇవ్వడం, 1920 లోనే కార్మికులకు ప్రావిడెంట్ ఫండ్ అమలు చేయడం, 1921లో నైపుణ్యాల అభివృద్ధి సంస్థ ఏర్పాటు, 1928లో ప్రసూతి సెలవులు ఇవ్వడం, 1934లో కార్మికులకు బోనస్, గ్రాట్యుటీ లాంటి సంక్షేమ కార్యక్రమాలను భారత దేశంలో మొదటిగా ప్రవేశపెట్టిన ఘనత టాటా గ్రూపులదే అన్నారు. సభకు అధ్యక్షత వహించిన జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రసంగిస్తూ టాటా గ్రూపు ప్రారంభంనుండే స్వాతంత్ర్య ఉద్యమానికి విరాళాలు అందించిందని, మహాత్మా గాంధీజీకి 1909 లో 25 వేలు, 1910 లో మరో 25 వేలు, ఆ తర్వాత 1947 వరకు %శ్రీ% లక్షా 25 వేలు విరాళాలు అందించి స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిందన్నారు. విశిష్ట సేవలందించిన రతన్ టాటా కు భారత ప్రభుత్వం భారతరత్న అందించి గౌరవించాలన్నారు. 1907 లో టాటా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీని, 1910 లో టాటా హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ సప్లై కంపెనీని, 1912లో ఇండియన్ సిమెంట్ కంపెనీని, 1917లో టాటా ఆయిల్ మిల్స్ కంపెనీని, టాటా ఇండస్ట్రియల్ బ్యాంకుని, 1919లో న్యూ ఇండియా అస్యూరెన్స్ కంపెనీని, 1920లో టాటా కన్స్ట్రక్షన్ కంపెనీని, 1936 లో టాటా ఇనిస్ట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ ను మరియు టాటా ఎయిర్ సర్వీసెస్ కు , 1939లో టాటా కెమికల్స్ లాంటి కంపెనీలను స్థాపించి భారత పారిశ్రామిక ప్రగతికి టాటా గ్రూప్ పునాదులు వేసిందని వివరించారు. మాజీ మంత్రివర్యులు డొక్కా మాణిక్య వరప్రసాద్ ప్రసంగిస్తూ జె. ఆర్. డి టాటా మహాత్మా గాంధీకి మద్దతుగా నిలిచారని, సహాయ నిరాకరణ, స్వదేశీ ఉద్యమం, దండి సత్యాగ్రహం లాంటి ఉద్యమాలకు అండగా నిలిచారని గుర్తు చేశారు. రతన్ టాటా తిరుపతి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గా ఉన్న డి. సాంబశివరావు విజ్ఞప్తిని మన్నించి క్యాన్సర్ ఆసుపత్రిని నిర్మించారన్నారు. రతన్ టాటా సేవలను గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రతన్ టాటా ఇన్నోవేటివ్ హబ్ ను ప్రకటించడం హర్షణీయమన్నారు. శాసనమండలి సభ్యులు కె.ఎస్. లక్ష్మణరావు ప్రసంగిస్తూ టాటా గ్రూప్ భారతదేశంలో పారిశ్రామిక విస్తరణకు, ఉపాధి కల్పనకు, ఉద్యోగుల సంక్షేమానికి ఎనలేని కృషి చేశారన్నారు. క్రోనీ కాపిటలిజం నేడు అమలవుతూ ప్రభుత్వ వనరులను, ప్రజల ధనాన్ని లూటీ చేస్తూ వేలాది కోట్లు సంపాదిస్తున్న పాలకులకు, పారిశ్రామిక వేత్తలకు భిన్నంగా టాటా గ్రూప్ దేశభక్తియుతమైన పారిశ్రామిక వేత్తలుగా ఉండటం అభినందనీయమన్నారు. మహాత్మా గాంధీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఎడి.ఏ. ఆర్. సుబ్రహ్మణ్యం, మానవత చైర్మన్ పావులూరి రమేష్, నేస్తం సహ వ్యవస్థాపకులు టి. ధనుంజయ రెడ్డి ప్రసంగించారు.